
# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం 01, సెప్టెంబర్ 2025 | 16 పేజీలు



## గణేష్ నిమజ్జనాలు షురూ..

### కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు

బీబీనగర్, ఆగస్టు 31 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని పెద్ద చెరువులో గణేష్ నిమజ్జనాలు షురూ అయ్యాయి. భాద్రపద మాసంలో శుక్లపక్ష చతుర్దశి రోజు ఈనెల 27న గణేష్ చతుర్దశి ఉత్సవాలు ప్రారంభ మయ్యాయి. మండల వ్యాప్తంగా భక్తులు పది రోజుల పండుగలో గణేష్ విగ్రహాలను ఇంటిలో

2వ పేజీలో..







# కొలువుదీరనున్న.. కొత్తపాలకవర్గాలు

- కొత్తగా ఏర్పడ్డ గ్రామపంచాయతీలకు సైతం ఎన్నికలు
- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కొత్తగా 42 గ్రామపంచాయతీల ఏర్పాటు
- సెప్టెంబర్ 2న ఓటర్ల తుది జాబితా విడుదల
- ఎంపీటీసీ, జడ్పీటిసి ఎన్నికల ఓటర్ల, పోలింగ్ కేంద్రాల ప్రకటన షెడ్యూల్ విడుదల

ప్రభాతవార్త, నడిగూడెం (సూర్యాపేట) : స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చకచకా సాగుతున్నాయి. రాష్ట్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయాలతో ఎన్నికల సంఘం ఏర్పాట్లలో నిమగ్నమైంది. ఎంపీటీసీ, జడ్పీటిసి, సర్పంచ్ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రాలు, ఓటర్ల జాబితాల ప్రకటనకు షెడ్యూల్ ఎన్నికల సంఘం విడుదల చేసింది. దీంతో గ్రామాల్లో ఎన్నికల హడావుడి వేడెక్కింది. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఎన్నికల నిర్వహణకు సంబంధించి లేక ఎన్నికల సంఘానికి రాసింది. ముందుగా ఎంపీటీసీ, జెడ్పీటిసి ఎన్నికలు జరగనున్నాయి. ఆ తర్వాతే గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతుంది. కొత్తగా ఏర్పడ్డ గ్రామపంచాయతీలలో కొత్త పాలకవర్గాలు కొలువుదీరనున్నాయి.





2 లో..

2వ పేజీలో..

# పదవి ఉంటుందా.. ఊడుతుందా

భువనగిరి, ప్రభాతవార్త : రాష్ట్ర సహకార రంగంలో మరోసారి కలకలం రేపేలా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కేవలం డిసిసిబి చైర్మన్లకు మాత్రమే కొనసాగింపు కల్పిస్తూ, మిగతా సహకార సంఘాల చైర్మన్ల పదవులను నిలిపివేయాలని ఉత్తర్వులు జారీ చేసింది.

- చెక్ పవర్ నిలిపివేస్తూ నిర్ణయం
- కేవలం డిసిసిబి చైర్మన్లకు కొనసాగింపుగా ఉత్తర్వులు జారీ
- మాజీలైన డిసిసిబి డైరెక్టర్లు
- నిబంధనలను విస్మరించిన చైర్మన్ పై సహకార చట్ట కమిషనర్ కు చేరిన నివేదికలు
- ఉమ్మడి జిల్లాలో 31 సహకార సంఘాల చైర్మన్ లకు తప్పని పదవి గండం
- ప్రత్యేక అధికారులతో కొనసాగింపుపై ప్రభుత్వం దృష్టి
- డీసీఓలకే విశేష అధికారాలు అప్పగిస్తూ ప్రభుత్వం నిర్ణయం
- రాజకీయ వర్గాల్లో తీవ్ర దుమారం
- పర్సన్ ఇంచార్జిల పొడిగింపుపై నెలకొన్న ఉత్కంఠ
- మల్ల గుల్లాలు పడుతున్న సహకార అధికారులు
- నేడు రేపు వెలువడనున్న ప్రత్యేక ఉత్తర్వులు
- అక్రమార్కుల మెడలకు బిగుస్తున్న ఉచ్చులు

### ఉమ్మడి జిల్లాలో 31 చైర్మన్లకు గండం....

ఈ నిర్ణయంతో ఉమ్మడి జిల్లాల్లో నల్గొండ పనిచేస్తున్న 31 సహకార సంఘాల చైర్మన్లకు తప్పనిసరి పదవి గండం వేటాడుతున్నట్లు తెలుస్తుంది. ఇందులో న ల్గొ ం డ జిల్లాలో 10, సూర్యాపేట జిల్లాలో 12 ,యాదాద్రి భువనగిరి జిల్లాలో 9 మంది సహకార సంఘాల పర్సన్ ఇంచార్జి కమిటీలకు పదవి గండం ఏర్పడనున్నట్లుతెలుస్తుంది. వాస్తవంగా ఉమ్మడి నల్గొండ జిల్లాలో 107 సహకార సంఘాల చైర్మన్లు ఉండగా ప్రస్తుతం డిసిసిబి చైర్మన్ గా కొనసాగుతున్న మునుగోడు సొసైటీని మాత్రమే





2 లో..



# ఎన్నికల హామీలు అమలుకు మరో ఉద్యమానికి శ్రీకారం

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ

కోదాడ, ఆగస్టు 31, ప్రభాతవార్త: వృద్ధులు, వితంతువులు ఒంటరి మహిళలకు 4000 రూ, వికలాంగులకు 6000 రూ, పెన్షన్లు ఇస్తానని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇవ్వకుండా మోసం



# కన్న పేగు.. కర్కషం

### చెట్ల పొదల్లో దొరికిన మగ శిశువు

మునగాల ఆగస్టు 31 ప్రభాతవార్త

కన్న పేగు బంధం కర్కశంగా మారి చెట్ల పొదల్లో మగ శిశువు పారేసిన సంఘటన మండల పరిధిలోని తిమ్మారెడ్డి గూడెంలో చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే గ్రామస్తులు ,ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల

2వ పేజీలో..

## కొలువుదీరనున్న కొత్త పాలకవర్గాలు

(మొదటి పేజీ తరువాయి..)

సూర్యాపేట జిల్లాలో ప్రస్తుతం 475 గ్రామ పంచాయతీలు ఉండగా అదనంగా 11 కొత్తగా గ్రామపంచాయతీలు ఏర్పడ్డాయి. నల్లగొండ జిల్లాలో 844 గ్రామపంచాయతీలు ఉండగా కొత్తగా 24 గ్రామ పంచాయతీలు ఏర్పడ్డాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 421 గ్రామపంచాయతీలు ఉండగా కొత్తగా ఏడు గ్రామపంచాయతీలు ఏర్పడ్డాయి. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా కొత్తగా 42 గ్రామపంచాయతీలు ఏర్పడగా జరగబోయే ఎన్నికల్లో కొత్త పాలకవర్గాలు కొలువుదీరనున్నాయి. ఇప్పటికే గ్రామాల్లో వార్డుల స్థాయి ఓటర్ల జాబితాలను రూపొందించడంలో అధికార యంత్రాంగం నిమగ్నమైంది. ఓటర్ల జాబితాలో దొర్లిన తప్పులను సరిదిద్దు ఎందుకు అభ్యంతరాలను కూడా స్వీకరించారు. మండల, జిల్లాస్థాయిలో రాజకీయ పక్షాల నాయకులతో సమావేశాలు నిర్వహించి సలహాలను సూచనలను తీసుకున్నారు. సెప్టెంబర్ 2న ఓటర్ల, పోలింగ్ కేంద్రాల తుది జాబితాలను ఎన్నికల సంఘం ప్రకటించనుంది. కొత్తగా ఏర్పడ్డ గ్రామపంచాయతీల లో కొత్త పాలకవర్గాలు ఏర్పడనున్నందున కొందరికి పదవులు దక్కే అవకాశం కలుగుతుంది. ఆయా గ్రామాలలో కొంతకాలంగా రాజకీయ పదవులు పొందాలని ఆశించే వారి కలలు నెరవేరే సమయం ఆసన్నమైంది. వివిధ రాజకీయ పక్షాల నాయకులు గ్రామాల్లో తమదైన రీతిలో ప్రజలతో మమేకమై ఎన్నికల్లో గెలుపొందాలని ఇప్పటినుంచే ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతున్నారు. తమ రాజకీయ భవిష్యత్తును పరీక్షించుకునేందుకు కొత్తగా ఏర్పడ్డ గ్రామపంచాయతీలు దోహదపడుతున్నాయి. ప్రజా సేవ చేయాలనే తలంపుతో ఉన్న నాయకులకు పదవులను పొందేందుకు ఇదో అవకాశంగా చెప్పవచ్చు. వివిధ రాజకీయ పక్షాల నాయకుల హడావుడి గ్రామాల్లో ప్రారంభమైంది. ఇది ఇలా ఉండగా ఎన్నికల సంఘం ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల నిర్వహణకు సంబంధించి షెడ్యూల్ ప్రకటించింది. సెప్టెంబర్ 10 నాటికి ఎంపీటీసీ, జడ్పిటిసి ఓటర్ల, పోలింగ్ కేంద్రాల తుది జాబితా ప్రచురించాలని ఆదేశిస్తూ కలెక్టర్లకు ఉత్తర్వులు జారీ చేశారు. సెప్టెంబర్ 6న ఎంపీటీసీ జెడ్పిటిసి స్థానాల వారీగా ఓటర్ల, పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితాలు ప్రకటించాలి. సెప్టెంబర్ 6 నుంచి 8 వరకు అభ్యంతరాలు స్వీకరిస్తారు. సెప్టెంబర్ 8న జిల్లా స్థాయిలో, మండల స్థాయిలో కలెక్టర్లు, ఎంపీడీవోలు రాజకీయ పక్షాల నాయకులతో సమావేశాలు నిర్వహిస్తారు. సెప్టెంబర్ 9న అభ్యంతరాలు, వినతులు పరిష్కరించాలి. సెప్టెంబర్ 10న ఓటర్ల, పోలింగ్ కేంద్రాల తుది జాబితాలు విడుదల చేస్తారు. స్థానిక సంస్థలకు సంబంధించి ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో ఎన్నికల సంఘం నిమగ్నమైంది. సూర్యాపేట జిల్లాలో 23 జెడ్పిటిసిలు 235 ఎంపిటీసీ స్థానాలు ఉన్నాయి. నల్లగొండ జిల్లాలో 33 జెడ్పిటిసిలు 353 ఎంపిటీసీ స్థానాలు ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 17 జడ్పిటిసి 178 ఎంపిటీసీ స్థానాలు ఉన్నాయి. గతంలోనే ఈ స్థానాలను ఖరారు చేస్తూ ఎన్నికల సంఘం ప్రకటించింది. ఆయా స్థానాలకు సంబంధించి పోలింగ్ కేంద్రాలు, ఓటర్ల తుది జాబితాలు సెప్టెంబర్ 10 లోపు ప్రకటించనున్నారు. మరో వారం రోజుల్లో ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. స్థానిక సమరానికి అంతా సన్నద్ధమవుతున్నారు. ఇక రాష్ట్రంలో ఎన్నికల పండుగ ప్రారంభం కానుంది. వరుస ఎన్నికలు జరిగే అవకాశం ఉండడంతో వివిధ రాజకీయ పక్షాల నాయకులు ఎన్నికలపై ఫోకస్ పెట్టారు.

## పదవి ఉంటుందా... ఊడుతుందా

(మొదటి పేజీ తరువాయి..)

పర్సన్ కమిటీ పదవిని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది . మిగిలిన 106 సొసైటీలకు పర్సన్ ఇంచార్జి కమిటీల నియామకంపై ప్రభుత్వ నుంచి స్పష్టత రావాల్సి ఉంది. యాదాద్రి జిల్లాలో 20 ,సూర్యాపేట జిల్లాలో 48 ,నల్గొండ జిల్లాలో 43 సహకార సంఘాలు ప్రస్తుతం కొనసాగుతున్నాయి. ఇదిలా ఉంటే సహకార చట్టం నిబంధనలను తుంగలో తొక్కి నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న సహకార సంఘాల చిట్టాను జిల్లా సహకార శాఖ అధికారులు రాష్ట్ర సహకార శాఖ కమిషనర్ కు పూర్తిస్థాయి నివేదికలను చేరవేసినట్లు తెలుస్తుంది . లక్షలాది రూపాయల అభివృద్ధి పనులను సహకార చట్టం బైలాలకు విరుద్ధంగా తమ పేరిటనే కాంట్రాక్టు పనులను తీర్మానాలు చేసుకొని తప్పుడు బిల్లులు సృష్టించి నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారని కొంతమంది చైర్మన్లపై వచ్చిన ఆరోపణలపై విచారణ జరిపిన డిసిఓ అధికారులు క్షేత్రస్థాయి నివేదికలను రాష్ట్ర స్థాయి అధికారులకు చేరవేసినట్లు సమాచారం . ఇది ఇలా ఉంటే గతంలో జిల్లా చైర్మన్ తో పాటు పర్సన్ ఇంచార్జ్ కమిటీ పదవీ కాలం పొడిగించడంతో తిరిగి డిసిసిబి డైరెక్టర్లు పదవిలో కొనసాగారు. ప్రస్తుతం కేవలం జిల్లా బ్యాంకు చైర్మన్ పదవిని మాత్రమే కొనసాగిపిస్తూ ఉత్తర్వులు వెలబడడంతో డైరెక్టర్లు అందరూ ప్రస్తుతం మాజీలు అయ్యారు.

### ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో సహకార సంఘాలు!

పదవీ ఖాళీల నేపథ్యంలో, సహకార సంఘాల పనితీరును ప్రత్యేక అధికారులతోనే కొనసాగించాలని ప్రభుత్వం దృష్టి సారించింది. ఈ క్రమంలో డిస్ట్రిక్ట్ కోఆపరేటివ్ ఆఫీసర్లకు విశేషాధికారాలు అప్పగిస్తూ ఉత్తర్వులు సిద్ధం చేసింది. దీంతో ఇకపై సంఘాల నిర్ణయాలు, లావాదేవీలు, పరిపాలన మొత్తాన్ని వీరే పర్యవేక్షి ంచనున్నారు.

### రాజకీయ వర్గాల్లో దుమారం...

ఈ పరిణామం రాజకీయ వర్గాల్లో తీవ్ర దుమారం రేపుతోంది. పర్సన్ ఇంచార్జిల పదవీ పొడిగింపు జరుగుతుందా? లేక ఊడిపోతుందా? అన్న ఉత్కంఠత నెలకొంది. సహకార అధికారుల మధ్య మల్లగుల్లాలు, లాబీయింగ్ మొదలైంది.నేడురేపో వెలువడనున్న ప్రత్యేక ఉత్తర్వులు...అత్యంత కీలకంగా భావిస్తున్న ఈ అంశంపై నేడు లేదా రేపటిలోపు ప్రత్యేక ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉందని విశ్వసనీయ సమాచారం. దీంతో పదవులు కొనసాగుతాయా? లేక పూర్తిగా రద్దవుతాయా? అన్న ప్రశ్నకు సమాధానం త్వరలోనే దొరకనుంది.

### అక్రమార్కులపై ఉచ్చు బిగుస్తుందా?

మరోవైపు, కొన్ని సహకార సంఘాల్లో ఆర్థిక అక్రమాలు, అవినీతి, నిధుల దుర్వినియోగం ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో, ఈ నిర్ణయం అక్రమార్కుల మెడలకు ఉచ్చు బిగుస్తుందా? అన్న చర్చ కూడా జోరుగా సాగుతోంది.

## ఎన్నికల హామీలు అమలుకు మరో ఉద్యమానికి శ్రీకారం



(మొదటి పేజీ తరువాయి..)

చేయడాన్ని ఖండిస్తూ, వెంటనే ప్రభుత్వం పెన్షన్లు మంజూరు చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామనిఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ హెచ్చరించారు. ఆదివారం పట్టణంలో ఏర్పాటు చేసిన వికలాంగులు, చేయూత పెన్షన్ దారుల సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఎన్నికల హామీల్లో భాగంగా ముఖ్యమంత్రి అనేక హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చాక విస్మరించారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో వికలాంగులకు, వితంతువులకు ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా పెన్షన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. చేయూత పెన్షన్దారులందరకు పెన్షన్లను ఇవ్వలేని రేవంత్ రెడ్డి గద్దె దిగిపోవాలని డిమాండ్ చేశారు. హామీలు అమలు చేయకపోతే సెప్టెంబర్ నెలలో హైదరాబాద్ మహానగరంలో లక్షలాది మంది వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళలతో మహా గర్జన సభను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. చేయూత పెన్షన్ దారుల శక్తిని ప్రభుత్వానికి చూపిద్దామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వీహెచ్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి పేరెల్లి బాబు మాదిగ, వి హెచ్ పి ఎస్ జాతీయ కోర్ కమిటీ వైస్ చైర్మన్ అందె రాంబాబు, ఎమ్మార్పీఎస్ నాయకులు సూర్యాపేట జిల్లా ఇన్చార్జి బచ్చలకూరి వెంకటేశ్వర్లు మాదిగ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు రుద్ర సురేష్ మాదిగ, జాతీయ నాయకులు కర్ల విజయరావు, జిల్లా నాయకులు పులి నాగేశ్వరరావు, జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగ, రాష్ట్ర నాయకులు కొండపల్లి ఆంజనేయులు, రాష్ట్ర నాయకులు యలమర్తి రాము, కొండపల్లి ఆంజనేయులు, జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి సత్యరాజు, మండల అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, వికలాంగులు తదితరులు పాల్గొన్నారు.

## కన్న పేగు బంధం కర్కషం

(మొదటి పేజీ తరువాయి..)



ప్రకారం గ్రామంలోని వడ్డెర కాలనీలో ఓ ఇంటి వద్ద చెట్ల పొదల్లో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు అప్పుడే పుట్టిన పసికందును వదిలేసి వేసినట్లు మగ శిశువు ఏడుపు వినపడినట్లు దీంతో చుట్టుపక్కల ఇండ్ల వారు విని దగ్గరకు వెళ్లి చూసే వరకు మట్టి పట్టి ఉండటాన్ని గమనించి వెంటనే స్థానిక ఆర్ఎంపి సహాయంతో ప్రథమ చికిత్స అందించారు. గుర్తు తెలియని మగ శిశువును చెట్ల పొదల్లో వదిలి వెళ్ళిన విషయాన్ని స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు శిశువుని వదిలి వెళ్ళిన మహిళ ఆచూకీ కోసం విచారణ చేపట్టారు,ఇట్టి సంఘటనలో దొరికిన శిశువుని సూర్యాపేట ఏరియా హాస్పిటల్ కి తరలించి వైద్య పరీక్షలు నిర్వహించి అనంతరం జిల్లా కేంద్రంలోని శిశు విహారకు తరలించనున్నట్లు తెలుస్తుంది. సంఘటనపై స్థానిక అంగన్వాడీ సూపర్వైజర్ బెజవాడ సరిత స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేసినట్లు సమాచారం, ఇట్టి సంఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఏదేమైనాప్పటికీ పండంటి మగ శిశువును చెట్లపొదల లో విసిరివేయడం పట్ల గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. గతంలో ఆడ శిశువులను భారంగా మారి వదిలేస్తున్న తరుణంలో దీనికి భిన్నంగా మగ శిశువును వదిలేయడం పట్ల పలువురు పలు రకాలుగా చర్చించుకుంటున్నారు. దీనిపై పోలీసులు వైద్య సిబ్బంది పూర్తిస్థాయిలో దర్యాప్తు జరిపి సదర్ వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# గణేష్ నిమజ్జనాలు షురూ..



బీబీనగర్ పరిసర ప్రాంతాల నుండి కూడా పెద్ద ఎత్తున గణేష్ విగ్రహాలను పెద్ద చెరువులో నిమజ్జనాలు చేస్తున్నారు. నిమజ్జనం కోసం అధికారులు అన్ని ఏర్పాట్లు ఇప్పటికే పూర్తి చేశారు. చెరువు వద్ద నిమజ్జనం సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఊరేగింపు సందర్భంగా విద్యుత్ తీగల తో ఎలాంటి ఇబ్బంది కలగకుండా విద్యుత్ అధికారులు తగిన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిమజ్జనం కోసం క్రేన్ ను ఏర్పాటు చేసినట్లు సిఐ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. చివరి రోజున బీబీనగర్ మండలంతో పాటు చుట్టుపక్కల మండలాల నుండి హైదరాబాద్ పరిసర ప్రాంతాల నుండి ఎక్కువ విగ్రహాలు వచ్చే అవకాశం ఉండడంతో మూడు క్రేన్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నిమజ్జనం సమయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎస్ఐ, పోలీస్ సిబ్బంది షిఫ్ట్‌ల వారిగా పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. పోలీస్ యంత్రాంగం తో పాటు రెవెన్యూ, విద్యుత్ శాఖ, అధికారులతో పాటు అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉండి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పెద్ద చెరువు ఒకపక్క అలుగు పోయడంతో పెద్ద ఎత్తున యువకులు, పిల్లలు చెరువు వద్దకు వచ్చే అవకాశం ఉన్నందున ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నిమజ్జనం సమయంలో ఎలాంటి డీజే లకు అనుమతులు లేవని తెలిపారు. భక్తులు, ముఖ్యంగా యువకులు గణేష్ విగ్రహాల నిమజ్జనాలు భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. నిమజ్జనం సమయంలో చిన్న పిల్లలను ఒంటరిగా పంపకుండా తమ కుటుంబ సభ్యులతో వచ్చి నిమజ్జనం చేసే విధంగా చూసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గణేష్ నిమజ్జనాలు శాంతియుత వాతావరణంలో సాఫీగా సాగేలా ప్రతి ఒక్కరు సహకరించాలని సిఐ ప్రభాకర్ రెడ్డి తెలిపారు.

(మొదటి పేజీ తరువాయి..)

మండపాలలో ప్రత్యేక పూజలు హోరతులు భక్తి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సెప్టెంబర్ 7న చంద్రగ్రహణం ఉండడంతో సెప్టెంబర్ 6 అనంత చతుర్దశి రోజు నా నిమజ్జనాలు పూర్తి చేయాలని పండితులు సూచిస్తున్నారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా ఆదివారం ఐదవ రోజు కావడంతో మండల వ్యాప్తంగా భక్తులు ఏర్పాటు చేసుకున్న వినాయక విగ్రహాలను తీసుకుని వచ్చి బీబీనగర్ పెద్ద చెరువులో నిమజ్జనం చేస్తున్నారు.

## దివ్యాంగులు తమ నైపుణ్యాన్ని పెంపొందించుకొని ముందుకు వెళ్లాలి

**: అనిల్ కుమార్**



**హాలియా, ప్రభాత వార్త, ఆగస్టు 31:** అంగవైకల్యం శాపం అనుకోని నిరసించి నిస్సహాయులు గా ఉండకూడదు, నిరంతరం మన స్కిల్స్ ని పెంపొందించుకొని ముందుకు వెళ్ళాలని అవకాశలు తప్పకుండ దక్కుతాయని తి.రీ ఫౌండేషన్ చైర్మన్, హైకోర్టు న్యాయవాది కట్టెబోయిన అనిల్ కుమార్ అన్నారు. హాలియా పట్టణంలోని శ్లోక పాఠశాలలో పాఠశాలలో ఏకే ఫౌండేషన్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు కంప్యూటర్, ఉపాధి కల్పన శిక్షణ తరగతుల కార్యమాన్ని ప్రారంభోత్సవం చేసి మాట్లాడుతూ మీకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి తి.రీ ఫౌండేషన్ మరియు విధ్యేధన్ ఫౌండేషన్ మీకు అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ సందర్భంగా గెస్ట్ స్పీకర్ మరియు విధ్యేధన్ ఫౌండేషన్ చైర్మన్ ఫిక్టీవ్ కంపెనీ ఆపరేషన్స్ హెడ్ ఈదర ప్రసన్న మాట్లాడుతూ తి.రీ ఫౌండేషన్ ద్వారా నిరంతరం యువత కి నిరుపేద వర్గాలకి విద్యార్థులకి గత పదిహేను సంవత్సరాలుగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్న మరియు మమ్ములని కూడ భాగస్వామ్యం చేస్తునందుకు కట్టెబోయిన అనిల్ కుమార్ కి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అదే విధంగా కార్యక్రమం యొక్క ఎజెండా గురించి యువతి యువకులకు వివరించారు. అనంతరం విద్యాధన్ ఫౌండేషన్ ద్వారా ఇంటర్నషిప్ కి సెలక్ట్ అయ్యి మధుపు మధు కి మొదటి నెల జీతం అనిల్ కుమార్ చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో ఫిక్టీవ్ కంపెనీ ఆపరేషన్స్ హెడ్ ఈదర ప్రసన్న, అమీర్ ఆలీ ఫౌండేషన్ చైర్మన్ అమీర్ ఆలీ, దాత్రి ట్రాన్స్పోర్ట్ ఎండీ నైది రవి, పులి శ్రీకాంత్, గంగుల అంజి యాదవ్, మన్నెం కోటి, శేఖర్ గౌడ్, గంగుల లింగస్వామి యాదవ్, బొమ్మిశెట్టి రామలింగయ్య, అభ్యర్థులు మరియు యువత తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు పరచాలి

**హాలియా, ప్రభాతవార్త, ఆగస్టు 31:**



2004 తర్వాత నియామకమైన ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు కాంట్రీబ్యూటరి పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు పరచాలని బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు రాపోలు పరమేశ్ అన్నారు. ఆదివారం హలియలో ఏర్పాటు చేసిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల పాలిట శాపంగా పరిణమించిన ఈ విధానాన్ని ఉద్యోగులకు తీసుకురావడం దుదృష్టకరం అన్నారు. దీని వల్ల ఎంతో మంది సిపిఎస్ ఉద్యోగుల జీవితాలు రోడ్డున పడ్డాయి అన్నారు. ఉద్యోగుల బ్రతుకులు షేర్ మార్కెట్ పాలు చెసిన ఈ విధానాన్ని తక్షణమే ఎత్తి వేయాలని అన్నారు. సిపిఎస్ విధానానికి ప్రత్యామ్నాయంగా యుపిఎస్, జీపీఎస్!!!భిన్నమైన విధానాలు తీసుకు కు వస్తుంది అన్నారు. దీనికి పాత పెన్షన్ విధానం ఒక్కటే న్యాయం చేస్తుందని అన్నారు. 30 ఏళ్ల పై గా ప్రభుత్వ సేవలు అందిస్తు!!!న్నఉద్యోగుల కు పెన్షన్ హక్కు అన్నారు.!!!పెండింగ్ బిల్లులను కొంత చెల్లించడం హర్షణీయం అన్నారు. కానీ మిగిలిన ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని అన్నారు. ఎన్నికల ముందు ప్రభుత్వం చేసిన వాగ్దానం మేరకు పెండింగ్ డీఏ లు చెల్లించి పి ఆర్ సి ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమం లో బీసీ ఉద్యోగుల సంఘం నాయకులు గణపురం!! నిరంజన్, నరం దాస్ దుర్గా ప్రసాద్, మన్నెం వెంకటేశ్వర్లు, వెంకన్న యాదవ్, తీరం దాస్ రవి, రహీం, అప్పన్న పాల్గొన్నారు.

## కొత్తపల్లిలో మొక్కల పంపిణీ

**హాలియా, ప్రభాతవార్త, ఆగస్టు 31:**




ఏకల్ గ్రామోత్తన్ ఫౌండేషన్ ఐ.వి.డిహలియ ఆధ్వర్యంలో కొత్తపల్లి గ్రామంలో ఆదివారం మొక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్య క్రమంలో హలియ ఐ.వి.డి ప్రెసిడెంట్ రాయప్రోలు మురలీకృష్ణ శర్మ మాట్లాడుతూ ఏకల గ్రామొత్తన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత ఐదు సంవత్స రాల నుండి హాలియా పరిసర ప్రాంత ప్రజలకు కుట్టు మిషన్, కంప్యూటర్ కోర్సులు నేర్పడంతో పాటు గ్రామాలలో సేంద్రియ వ్యవసాయం గురించి రైతులకు తెలియజేస్తు మరియు ప్రతి సంవత్సరము మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని కూడా చేపడుతున్నామన్నారు. ఈ సంవత్సరము దాదాపు రెండువేల మొక్కలు పంపిణీ చేసినట్లు తెలిపారు. అదేవిధంగా ఈ సంవత్సరం నుండి కొత్తగా సెంటర్ యందు బ్యూటిషన్ కోర్స్ కూడా మహిళల కోసం ఏర్పాటు చేసినట్లు దీనిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్య క్రమంలో గ్రామ ప్రజలు తిరుమలయ్య, శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి, రాజేశ్, వెంకటయ్య, కోటమ్మ, అమల, శంకరయ్య గ్రామ ప్రజలు, ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## సుంకరి మల్లేష్ గౌడ్‌కు గౌరవ డాక్టరేట్ ప్రధానం

**చిట్యాల రూరల్, ఆగస్టు 31, ప్రభాతవార్త :**



చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన సుంకరి మల్లేష్ గౌడ్‌కు గౌరవ డాక్టరేట్ లభించింది. సుంకరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆయన చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాల గుర్తింపుగా ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రధానం చేసింది. ఆదివారం హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమంలో యూనివర్సిటీ వ్యవస్థాపకుడు, చైర్మన్ డాక్టర్ ఆకుల రమేష్, సహవ్యవస్థాపకుడు ధ్యాన్ మోర్గాన్‌లు డాక్టరేట్ ను మల్లేష్ గౌడ్‌కు అందజేశారు. మల్లేష్ గౌడ్ ప్రస్తుతం నల్లగొండ జిల్లా కోర్టులో న్యాయవాదిగా సేవలందిస్తున్నారు. అదేవిధంగా చిట్యాల వ్యవసాయ సహకార సంఘం చైర్మన్‌గా వ్యవహరిస్తూ పలు సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు. గతంలో ఆయన నల్లగొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా పనిచేసి రాజకీయ రంగంలో విశేష కృషి చేశారు. గౌరవ డాక్టరేట్ అందుకున్న సుంకరి మల్లేష్ గౌడ్‌కు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయంలో అన్నదాన వితరణ

**నల్గొండ రూరల్ ఆగస్టు 31, ప్రభాతవార్త:**



గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నల్గొండ మండలం ఖాజీ రామారం గ్రామంలోని శ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన గణనాధుడి వద్ద శ్రీ వరసిద్ధి వినాయక కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదములు స్వీకరించారు. శ్రీవరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. విగ్నేశ్వరుడిని పూజించడంతో విఘ్నాలు తొలగిపోయని అన్నారు. గణనాథుడి ఆశీస్సులతో గ్రామంలోని ప్రజలు ఆయురారోగ్యాలు, అష్టఐశ్వర్యాలతో ఆనందంగా జీవించాలని గణనాథుని కృపకు పాత్రులు కావాలని భగవంతుని ప్రార్థించినట్లు తెలిపారు.

# నేరాలు-దారుణాలు

## విద్యుత్ ఘాతంతో రెండు మేకలు మృతి

### పరిహారం చెల్లించాలని బాధితుడు వేడుకోలు



**నల్గొండ రూరల్ ఆగస్టు 31, ప్రభాత వార్త:** విద్యుత్తు ఘాతంతో రెండు మేకలు మృతి చెందిన సంఘటన నల్గొండ మండలం లోని ఖాజీ రామారం గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. గ్రామానికి చెందిన గోర్లు, మేకల కాపరి కుందారపు లింగయ్య రోజువారి కార్యక్రమంలో భాగంగా గొర్లను మేకలను మేపడానికి వెళుతుండగా గ్రామం లోని ఊరు చివరన విద్యుత్ స్తంభానికి గల బూస్టర్ వద్ద విద్యుత్ షాక్ కు గురై రెండు మేకలు అక్కడికక్కడే మృతి చెందాయి. గొర్ల కాపరిగా జీవనాధారంగా జీవిస్తున్న కుందారపు లింగయ్య రెండు మేకలు మృతి చెందడంతో సుమారు 25 నుండి 30 వేల రూపాయలు నష్టపోయానని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ శాఖ నిరక్ష ్యంతో తను రెండు మేకలని కోల్పోయానని తమకు జరిగిన నష్టాన్ని, విద్యుత్ శాఖ వారు అందించాలని వారు కోరారు.

## 210 బస్తాల నల్ల బెల్లం పట్టివేత .. ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ ఏసీ సంతోష్

***నల్లగొండ, ప్రభాతవార్త, ఆగస్టు 31 :***



ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు జిల్లాలో ఆదివారం 210 బస్తాల నల్లబెల్లాని స్వాధీనం చేసుకున్నారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఎక్సైజ్ ఇన్ఫోర్స్మెంట్ కార్యాలయంలో అసిస్టెంట్ కమిషనర్ సంతోష్ తెలిపిన వివరాల ప్రకారం.. విశ్వసనీయ సమాచారం మేరకు నల్ల బెల్లం సరఫరా జరుగుతున్నదని కొండ మల్లెపల్లి నుంచి చింతపల్లి దారిలో వాహన తనిఖీలు చేయడం జరిగిందన్నారు. ఈ తనిఖీలలో ఒక డీసీఎం వాహనంలో 210 బస్తాలతో నల్ల బెల్లాన్ని తరలిస్తున్న ఒక వ్యక్తి పట్టుబడినట్లు తెలిపారు. ఈ క్రమంలో నల్ల బెల్లం తెస్తూ పారిపోయిన మేఘ్యా తండా, ఆంబోతు తండాలకు చెందిన రమేష్ నాయక్, తరుణ్ నాయక్ లపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. దాడుల్లో సుమారుగా రూ. 10 లక్షల విలువైన సరుకును సీజ్ చేయడం జరిగిందన్నారు. ఈ దాడుల్లో సీఐ శ్రీనివాస్, శేఖర్ రెడ్డి, నాగరాజు, అనిల్, నాగరాజు పాల్గొన్నారు.

## కరెంటు తీగ తగిలి పాడి గేదె మృతి

***పెద్దవూర ఆగస్టు 31 ప్రభాత వార్త***

కరెంటు తీగ తగిలి పాడి గేదె మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని పులిచెర్ల గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. బాధితురాలు మాడుగుల లక్ష్మమ్మ భర్త చంద్రయ్య తెలిపిన వివరాల ప్రకారం తన సొంత పొలంలో గేదెలను మేపుతుండగా స్టార్టర్ పెట్టేకు వెళ్లే విద్యుత్ వైర్ తగలడంతో గేదె మృతి చెందిందని తెలిపారు. దీంతో పాడి గేదె మృతి చెందడంతో ఆర్థికంగా నష్టపోయామని తెలిపారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.



## డబుల్ బెడ్ రూమ్ గృహాలు పూర్తి చేయాలి

**నడిగూడెం, ఆగస్టు 31, ప్రభాతవార్త:**

నడుగూడెం మండ్లల కేశవపురం గ్రామంలోప్రజా సమస్యల పరిష్కారం నిమిత్తం సిపిఎం పోరు బాట లో భాగంగా ఆదివారం సర్వే నిర్వహించారు.సర్వేలో అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లని సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ గ్రామ ప్రజలతో కలిసి సందర్శించారు. ఆయన మాట్లాడుతూ అర్హులైన పేదలకు అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంచాలి అని డిమాండ్ చేశారు.గత టీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎస్సీలకు 20 ఇండ్ల నిర్మాణాన్ని కాంట్రాక్టర్ ప్రారంభించారు. 16 ఇండ్లకి బేస్మెంట్ పూర్తి అయినవి. 4 ఇండ్లకి స్లాబ్ వేసి బిల్లులు రాక కాంట్రాక్టర్ వదిలేసారు అని అన్నారు.అర్హులైన పేదలకు అసంపూర్తిగా ఉన్న గృహాలనుపూర్తి చేసి పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కేశ గాని భద్రయ్య, శాఖా కార్యదర్శి పప్పుల విజయ్, మొక్క జీదయ్య, మాజీ సర్పంచి బందారు మంగమ్మ, మైసయ్య, ఉపేందర్, మహేష్,ఉపేందర్, హరీష్,ఉమేష్, గామయ్య పాల్గొన్నారు.




## ముందుకు సాగని రహదారి నిర్మాణ పనులు

**నడిగూడెం, ఆగస్టు 31, ప్రభాతవార్త:**

మండలంలోని రత్నవరం గ్రామం నుండి తెల్లబెల్లి వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులు ముందుకు సాగడం లేదు. గత మూడు నాలుగు సంవత్సరాలుగా రోడ్డు నిర్మాణ పనులు కొద్దిరోజులు కొనసాగుతూ ఆ తర్వాత నిలిచిపోతున్నాయి. ఉన్న బీటీ రోడ్డున తవ్వడంతో గుంటలు పడి రాకపోకలకు ఇబ్బందిగా మారింది. నిత్యం ఈ రహదారి గుండా ఎన్నో గ్రామాలకు వాహనాలు ప్రయాణిస్తుంటాయి. రోడ్డు అధ్వానంగా ఉండడంతో ఇబ్బందులు పడుతున్నారు. నడిగూడెం, కోదాడ, సూర్యాపేట, ఖమ్మం తదితర పట్టణాలకు సైతం వాహనాలు ప్రయాణిస్తుంటాయి. అధ్వాన్న రోడ్డుతో అవస్థలు తప్పడం లేదు. బీటీ రోడ్డు పూర్తి గావించాలని పలు యువకులు, నాయకులు ఆందోళన లు చేపట్టినప్పటికీ స్పందన లేకుండా పోయింది. ఈ రహదారి గుండా ఎన్నో గ్రామాలకు పెద్ద సంఖ్యలో వాహనాలు ప్రయాణిస్తుంటాయి. అధికారులు స్పందించి వెంటనే రోడ్డు నిర్మాణ పనులు పూర్తిగా వించాలని ప్రజలు కోరుతున్నారు.



## అధికారుల నిర్లక్ష్యంతో సంతను తలపించిన, అఖిలపక్ష సమావేశం

**ఓటరు ముసాయిదాపై చర్చ పక్కదారి, రసాభాసగా ముగిసిన వైనం**

**మునగాల ఆగస్టు 31 ప్రభాతవా**

రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టిన స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో భాగంగా, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, ఓటరు ముసాయిదాపై శనివారం మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం లో ఏర్పాటుచేసిన అఖిలపక్ష రాజకీయ పార్టీల సమావేశం అధికారుల నిర్లక్ష ్యంతో రసాభాసాగా ముగిసింది. వివరాల్లోకి వెళితే పోలింగ్ కేంద్రాల ఏర్పాటు ఓటరు ముసాయిదా పై ఎంపీడీవో అధ్యక్షతన మండల స్థాయిలోని అధికార యంత్రాంగం , రాజకీయ పార్టీల అధ్యక్ష కార్యదర్శుల తో సమగ్రంగా చర్చించి మార్పులు చేర్పులతో నూతనంగా పోలింగ్ కేంద్రాల ఏర్పాటు ముసాయిదా జాబితా విడుదలకు చర్యలు తీసుకునేందుకు ఏర్పాటు చేసిన సమావేశం కాస్త, అసలు లక్ష ్యం పక్కదారి పట్టింది. సమావేశం ప్రారంభం కాగానే ఆయా రాజకీయ పార్టీలకు చెందిన అధ్యక్ష కార్యదర్శులు కాకుండా పదుల సంఖ్యలో ఆయా పార్టీలకు చెందిన కార్యకర్తలు సమావేశంలోకి రావడంతో అధికారులకు కూర్చోవడానికి కుర్చీలు కూడా లేని పరిస్థితి ఏర్పడింది. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు చెందిన అధ్యక్ష కార్యదర్శులతో పాటు ఆయా శాఖల అధికార యంత్రాంగం సమావేశానికి హాజరు కావలసి ఉండగా, వీరితోపాటు సంబంధం లేని వ్యక్తులు సమావేశంలోకి రాగా వారిని సంబంధిత అధికారుల నిర్లక్ష ్యం మూలంగా సమావేశంలో అర్థవంతమైన చర్చకు, సలహాలు సూచనల స్వీకరణకు తావు లేకుండా పోయింది.దీంతో సమావేశంలో ప్రధాన అంశాలు చర్చించకుండా ఎజెండాలో లేని అంశాలపై సమావేశంలో చర్చకు దారి తీయగా పరస్పరం అధికారులకు, రాజకీయ పార్టీ నాయకులు కార్యకర్తలకు మధ్య వాగ్వాదానికి దారితీసి చివరకు సమావేశంరసాభాసగా ముగిసింది. ఎన్నికలు సమీపిస్తున్న ప్రస్తుత తరుణంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించాల్సిన సమావేశంలో అధికారుల నిర్లక్ష ్యంతో ఆదిలోనే హంసపాదు మాదిరిగా సంతను తలపించేలా సమావేశం నిర్వహించడంతో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ సజావుగా జరుగుతుందో లేదో అన్న సందేహాన్ని మండల ప్రజలు ఓటర్లు వ్యక్తం అవుతున్నాయి.ఇట్టి విషయమై సంబంధిత ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ ను వివరణ కోరగా ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఆయా రాజకీయ పార్టీల అధ్యక్ష కార్యదర్శులను మాత్రమే సమావేశానికి ఆహ్వానించగా వారితోపాటు ఆయా రాజకీయ పార్టీలకు చెందిన కార్యకర్తలు సైతం సమావేశానికి రావడంతో సమావేశం గందరగోళానికి దారి తీసింది అని ఆయన అన్నారు.



## కొనసాగుతున్న గణేష్ నవరాత్రులు

**నడిగూడెం, ఆగస్టు 31, ప్రభాతవార్త:**

మండలంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. 15 గ్రామాలలో పలు వీధుల్లో వినాయక విగ్రహాలను ఏర్పాటుచేసి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పలువురు దంపతులు పీటలపై కూర్చుంటున్నారు. పూజారులు ఎంతో నిష్ఠతో పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకుంటున్నాయి. నడిగూడెం, సిరిపురం, రత్నవరం, వేణుగోపాలపురం గ్రామాలలోని శ్రీ కోదండ రామస్వామి దేవాలయాలలో కూడా విగ్రహాలను ప్రతిష్టించి నవరాత్రి వేడుకలు నిర్వహిస్తున్నారు. ప్రతిరోజు ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపడుతున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో ఉత్సవాల్లో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులు అవుతున్నారు. ఆదివారం నవరాత్రి వేడుకలు ఐదవ రోజుకు చేరాయి. పలు గ్రామాల్లో నిమజ్జనం చేశారు. తీర్థ ప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిసాయి. శ్రీ సాయి బాబా మందిరం వద్ద ఏర్పాటుచేసిన వినాయక వారోత్సవాల్లో హమాలీల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం అన్నదానం నిర్వహించారు. అదేవిధంగా రామాపురంలో యువ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.




# కోదాడ వార్త

## సరిపడా యూరియా సరఫరా చేయాలి

**నడిగూడెం, ఆగస్టు 31, ప్రభాతవార్త:**

రైతులకు యూరియా వెంటనే సరఫరా చేయాలి అని సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యానారాయణ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలని డిమాండ్ చేశారు. ఆదివారం సిరిపురం గ్రామ శాఖ సమావేశం పసువులేటి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. మాజీ సర్పంచ్ వెంపటి అప్పారావు మృతికి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ రైతులకి నాట్లేసే సమయంలో కలుపు తీసే సమయంలో యూరియా లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే యూరియా కొరత తీర్చాలని అన్నారు. గ్రామంలో కరెంటు ఎప్పుడొస్తుందో ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి ఏర్పడిందని విద్యుత్ అధికారులు వెంటనే సరి చేయాలని అన్నారు. ఈ శాఖ సమావేశంలో వెంకటేశ్వర్లు, నాగులు మీర, మిల్లు శీను, సుజాత, నిదానం రాములు, నిదానం జాన్ పాల్గొన్నారు.



## రూ. 5 వేలు ఆర్థిక సహాయం

**నడిగూడెం, ఆగస్టు 31, ప్రభాతవార్త:**

మండలంలోని రత్నవరం గ్రామానికి చెందిన మెలుగూరి నరసయ్య కరెంటు షాక్ తో ఇటీవల మృతి చెందడంతో మాజీ సర్పంచ్ పసుపులేటి వినయ్ వర్ధన్ సతీమణి రమాదేవి ఆదివారము మృతుని కుటుంబ సభ్యులకు ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. మృతుని కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు మెలుగూరి ఉపేందర్, దాట్ల నాగేశ్వరరావు, కాంపాటి ఉపేందర్, కలకొండ సైదుబాబు, నందిగామ రామారావు, పెద్ద సైదులు, చిన్న సైదులు, మిన్నయ్య, వివేక్, క్రాంతి కుమార్, వీరయ్య, గురవయ్య, బాబు తదితరులు పాల్గొన్నారు.



## సిపిఎస్ రద్దుకు డిమాండ్

**నడిగూడెం, ఆగస్టు 31, ప్రభాతవార్త:**

సిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని సూర్యాపేట జిల్లా ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్స్ కార్యదర్శి చార గండ్ల కృష్ణ అన్నారు. 2004 సెప్టెంబరు ఒకటి నుండి పాత పెన్షన్ రద్దు చేయడం అన్యాయం అన్నారు. ప్రభుత్వ పథకాలను అమలు చేయడంలో ఉద్యోగులు నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. హిమాచల ప్రదేశ్, పంజాబ్, రాజస్థాన్, జార్ఖండ్, చత్తీస్గడ్ రాష్ట్రాలలో సిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగిస్తున్నారన్నారు. ఉద్యోగస్తులకు సరైన సమయంలో డిఏలు రాక పిఆర్సీలు, పెన్షన్ లేకపోవడం నిరాశకు గురవుతున్నారన్నారు.



# కోదాడలో ఏ టి ఎస్ సెంటర్ ఏర్పాటుకు కృషి

**కోదాడ, ఆగస్టు 31, ప్రభాతవార్త:**

కోదాడలో ఆటోమేటెడ్ టెస్టింగ్ సెంటర్ ఏర్పాటుకు కృషి చేస్తామని పలువురు రవాణా శాఖ అధికారులు తెలిపారు. ఆదివారం పట్టణంలోని లారీ అసోసియేషన్ కార్యాలయంలో సూర్యాపేట ఆర్టీవో గా పనిచేస్తూ వరంగల్ డిటిసిగా పదోన్నతి పై వెళ్తున్న సురేష్ రెడ్డికి కోదాడ లారీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటుచేసిన అభినందన, సన్మాన కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. కోదాడలో పనిచేయడం తమ పూర్వజన్మ సుకృతమని, ఇక్కడి ప్రజలందరి ఆదరాభిమానాలు మరిచిపోలేనివి అన్నారు. రవాణారంగం దేశానికి



వెన్నుముక లాంటిదని, ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొని వ్యాపారంలో నష్టం వచ్చినా సమాజానికి సేవ చేయాలనే దృక్పథంతో లారీ యజమానులు సమాజానికి సేవ చేస్తున్నారన్నారు. ఇబ్బందుల్లో ఉన్న లారీ యజమానులకు చట్ట పరంగా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. కొన్ని సందర్భాల్లో లారీ డ్రైవర్ల తప్పులేకున్నా శిక్ష పడుతుందని, రానున్న రోజుల్లో ప్రమాదాల్లో ఎవరి తప్పు ఉంటే వారికే శిక్ష పడేవిధంగా కొత్త సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత రవాణా శాఖ అధికారుల సంఘం గౌరవ అధ్యక్షులు మోహన్ రెడ్డి, రిటైర్డ్ ఎస్పి శ్రీనివాస్ రెడ్డి, నల్గొండ డి టి సి వాణి, కామారెడ్డి డి టి ఓ శ్రీనివాసరెడ్డి,ఆర్టీవో రవికుమార్, సూర్యాపేట డి టి వో జయప్రకాష్, రిటైర్డ్ ఎం వి ఐ సుభాష్, ఎంవిఐలు జిలాని,శ్రీనివాస్, కొండయ్య, కోదాడ లారీ అసోసియేషన్ అధ్యక్షులు తూనం కృష్ణ, రాష్ట్ర లారీ అసోసియేషన్ చైర్మన్ రామినేని శ్రీనివాసరావు, సెక్రటరీ యలమందల నరసయ్య, ఆవుల రామారావు, ఉమ్మడి జిల్లా గౌరవ అధ్యక్షులు పైడిమర్రి వెంకటనారాయణ, కోదాడ మాజీ అధ్యక్షులు కనగల నాగేశ్వరరావు, విలాసకవి నరసరాజు, పెద్ది అంజయ్య, దొంగరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఘనంగా వినాయక నిమజ్జన కార్యక్రమం

**కోదాడ, ఆగస్టు 31, ప్రభాతవార్త:**

స్థానిక ఎన్ ఆర్ ఎస్ కాలేజ్ లో నిర్వహిస్తున్న వినాయక నవరాత్రి ఉత్సవాలు ఆదివారం 5వ రోజు కు చేరుకున్నాయి. ఈ సందర్భంగా బాలురు, బాలికల కోసం క్యాంపస్ లలో ఏర్పాటు చేసిన విగ్రహాలకు ఆది వారం యాజమాన్యం ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం విగ్రహా లను నిమజ్జనానికి తరలించారు. ఈ సందర్భంగా విద్యార్థులు కోలాటాల, నృత్య ప్రదర్శన నిర్వహించారు. ప్రధానంగా ఆపరేషన్ సింధూర్



నేపథ్యంగా ప్రదర్శించిన స్కిట్ పట్టణ ప్రజలను ఆకట్టుకుంది. పట్టణంలోని రంగా థియేటర్, పోలీస్ స్టేషన్, ఖమ్మం క్రాస్ రోడ్ లలో నిర్వహించిన ఈ ప్రదర్శనను చేసేందుకు ప్రజలు ఆసక్తి చూపారు. ఈ కార్యక్రమాలలో కాలేజ్ చైర్మన్ వద్దే రాజేష్ చౌదరి, డైరెక్టర్ మనోహర్ రెడ్డి, కరస్పాండెంట్ వేణుగోపాల్ రావు, వైస్ ప్రిన్సిపాల్ జీ వీ, అకడమిక్ అడ్వైజర్ మైనం రామయ్య, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# తొలి పూజలు నీకే గణపయ్య

**మ్యోటకొండూర్ ఆగస్టు 31 ప్రభాత వా**

మోటకొండూర్ మండల కేంద్రంలో వినాయక చవితి సందర్భంగా గణేష్ ని నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శ్రీ వివేకానంద యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాధునికి సిరబోయిన శోభ మల్లేష్ యాదవ్ కుటుంబ



సభ్యులు ఆదివారం వేదపండితులు మణికంఠ శర్మ చే ఘనంగా పూజలు నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ తొలి పూజలు అందుకునే దేవుడు వినాయకుడు అందుకే విఘ్నాలను తొలగించి చల్లగా చూడాలని ప్రతి ఏడాది ఆయన విగ్రహాలను వాడ వాడలా ప్రతిష్టించి నవరాత్రి పూజలు చేసి నిమజ్జనం చేస్తుంటారు మండపాల లో కొలువైన గణపయ్యలకు పూలు పండ్లు ఆకులతో ఘనంగా పూజలు నిర్వహిస్తుంటారు గణేశుడికి సమర్పించే ప్రతిదానికి ఒక అర్థం చేసే ప్రతి పూజకు ఒక పరమార్థం ఉంటుందని ఆయన అన్నారు మండల ప్రజలు పాడి, పం టలతో సుఖసంతోషాలతో ఉండా లని అన్నారు విగ్రహ దాతలు దేవ రకొండ ఉమారాణి కృష్ణ చారి కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమం లో మల్ల లోకేష్ , మల్ల రాకేష్, మల్ల వినోద్, సాయి, నారి నవీన్, మార్గం ఉదయ్, నందాల నితిన్, బొక్క చందు కాలనీవాసులు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## బీసీ వర్గాల పక్షపాతి కాంగ్రెస్ పార్టీ

**హుజూర్ నగర్ టౌన్, ఆగస్టు 31, ప్రభాత వార్త :**

తెలంగాణలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించి బీసీ వర్గ పక్షపాతిగా నిరూపించుకుందని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జునరావు ఒక పత్రికా ప్రకటనలో అన్నారు. రాష్ట్ర జనాభా ప్రతిపాదిక ప్రకారం రాజకీయంగా, ఉద్యోగ, విద్య విషయాలలో రిజర్వే షన్లు ఉండాలని ఎన్నో సంవత్సరాల నుంచి పోరాడి కోరుతున్న బీసీ వర్గాలకు కాంగ్రెస్ పార్టీ కులగణ న చేసి, రిజర్వేషన్ల ను అమలు చేయడం బీసీ వర్గాలకు సామా జిక



న్యాయాన్ని అందించినట్లు అవుతుంది అన్నారు. బీసి బిల్లు అసెం బ్లీలో ప్రవేశ పెట్టడం, ఆమో దించటం నేడు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే దిశగా అసెంబ్లీలో తీర్మానం చేయటం హర్షించ దగ్గ విషయం అన్నారు. బీసీ కులాల ప్రజలకు అన్ని రంగాల్లో న్యాయం జరిగేలా కృషి చేస్తున్న స్థానిక ఎమ్మెల్యే మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ కుమార్ రెడ్డి బీసీ కులాల తరపున ప్ర త్యేక ధన్యవాదాలు తెలియ జేస్తున్నట్లు తెలిపారు.

# అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**నేలకొండపల్లి, ఆగస్టు 31 ప్రభాతవార్త:**



రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు వెల్లడించారు. ఆదివారం నేలకొండపల్లి నందు ఇందిరమ్మ ఇళ్ళ పథకం కింద మంజూరైన ఇళ్ళ నిర్మాణ పనుల పురోగతిని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ తో కలిసి పరిశీలించారు. ఇళ్ళ లబ్దిదారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఏఐసీసీ జాతీయ నేత రాహుల్ గాంధీ పాదయాత్ర సందర్భంగా ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన తరువాత బీసీ బిల్లు పెడతామని చెప్పారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ ద్వారా బీసీ బిల్లు తీసుకొచ్చినప్పటికీ బీజేపీ ప్రభుత్వం సహకరించట్లేదని ఆయన విమర్శించారు. శాసనసభ లో ఆనాడు ఉన్న కొన్ని చట్టాలను సవరణ చేసి 42 శాతం బీసీ బిల్లు ఆమోదించజేయడం హర్షణీయం అని ఆయన తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొడ్డు బొందయ్య, కాంగ్రెస్ బి బ్లాక్ అధ్యక్షులు జెర్రిపోతుల సత్యనారాయణ, కాంగ్రెస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గం కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు బోయిన వేణు, యడవల్లి నాగరాజు, అనంతు నాగేంద్ర బాబు, గోపి పాల్గొన్నారు.

## భక్తులకు అన్నదానం ప్రారంభించిన రాయల



**నేలకొండపల్లి, ఆగస్టు 31 ప్రభాతవార్త:**

వినాయక చవితినవరాత్రి ఉత్సవాలలో భాగంగా నేలకొండపల్లి నందు గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని మండపం వద్ద ఆదివారం దాదాపు 1500 మంది భక్తులకు అన్నదానం కార్యక్రమాన్ని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ ఆఫీస్ ఇంచార్జ్‌తుంబూరి దయాకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య, కాంగ్రెస్ బ్లాక్ కమిటీ అధ్యక్షుడు జెర్రిపోతుల సత్యనారాయణ, ఏఎంసి మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, కాంగ్రెస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గం కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజని, జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు కొడాలి గోవిందరావు, రాయపూడి నవీన్, లక్కం ఏడుకొండలు, బోయిన వేణు, యడవల్లి నాగరాజు, వంగవీటి నాగేశ్వరరావు, కడియాల నరేష్ , బోయినపల్లి శీను, సోమనబోయిన సాయి నవీన్, రాయపూడి రోహిత్, ప్రజాపత్తు విశాల్, ప్రజాపతి తానారాం,గొలుసు పవన్, కైలాసపు గోపి, అనంతు మనోజ్, తాత అఖిల్, మల్లారపు అనూష, ఎడవల్లి సూర్య, గొలుసు వంశీ, ప్రజాపతి దిలీప్, కొండా ఉపేందర్, లలిత్, శ్రీరామ్, కాసాని మహేష్, జెర్రిపోతుల బాబి తదితరులు పాల్గొన్నారు.

# గణనాధునికి ఘనంగా పూజలు. అన్నదాన కార్యక్రమం

**మోటకొండూర్ ఆగస్టు 31 ప్రభాతవా**

మోటకుదూర్ గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మోటకొం దూర్ మండల కేంద్రంలోని హను మాన్ దేవాలయం ఆవరణలో హన్ మాన్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడు విగ్రహ దాతలు జూకంటి లక్ష్మి మధు దంప తులు.కుటుంబసభ్యు లు సాయంకాలం ప్రత్యేక పూజలు నిర్వహించి వినాయక మండపం వద్ద మహా అన్నదాన కార్య క్రమం నిర్వహిం చారు ముఖ్యఅతిథిగా స్థానిక ఎస్ఐ అశోక్ పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో భూమండల శ్రీనివాస్, హనుమాన్ యూత్ సభ్యులు,భూమండ్ల శ్రీనివాస్ , హన్ మాన్ యూత్ భక్తులు బాల్ద నరసింహ, భూమండ్ల నాగరాజు, బుగ్గ మహేష్, బాల సిద్ధులు, ఆలేటి



ఉమేష్, నాగరాజు, శ్రీశైలం, బాల రాజు, పరుశురాములు,కాలనీ వాసులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం..



**చండూరు,31ఆగష్టు,ప్రభాతవార్త:**
భారత ప్రధాని నరేంద్రమోడీ మాతృమూర్తిపై అసభ్యకర పదజాలంతో,అవమానకరంగా అనుచిత వ్యాఖ్యలు చేసిన రాహుల్‌గాంధీ క్షమాపణలు చెప్పాలని స్థానిక బిజెపి నాయకులు డిమాండ్ చేశారు.అనుచితవ్యాఖ్యలకు నిరసనగా భారతీయ జనతాపార్టీ అధ్యక్షుడు పందుల సత్యంగౌడ్ ఆధ్వర్యంలో స్థానిక ఇందిరాగాంధీ చౌరస్తావద్ద రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు.ఇటీవల బిహార్‌లో కాంగ్రెస్‌చేపట్టిన ర్యాలీలో జాతీయ కాంగ్రెస్‌నాయకుడు రాహుల్ గాంధీ పేపర్‌లో రాయలేని అసభ్యపదజాలంతో మోదీ తల్లిని దూషించి,తిరిగి కనీసం ఆ మాటలు ఖండించకపోవడం సిగ్గుచేటన్నారు.రాహుల్‌గాంధీ డౌన్..డౌన్..అంటూ బిజెపి నాయకులునినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కోమటి వీరేశం,జిల్లా కౌన్సిల్‌సభ్యులు భూతరాజు శ్రీహరి,జిల్లా పార్టీ నాయకులు అన్నెపర్తి యాదగిరి,రావిరాల శ్రీను,బోడ ఆంజనేయులు,పేర్ల గణేష్,ఇరిగి ఆంజనేయులు, పార్టీ ప్రధాన కార్యదర్శులు భూతరాజుస్వామి,సోమ శంకర్,తడకమళ్ల శ్రీధర్,యువమోర్చా నాయకులు దోటి శివ,ఉపాధ్యక్షులు చెనగాని శేఖర్,పల్లెగోని చంద్రమౌళి,కారింగు విజయ్, కోశాధికారి మంచుకొండ సాగర్,జిట్టగోని రాము,దోటి నవీన్,తదితరులు పాల్గొన్నారు.

## భగత్‌సింగ్ నగర్‌లో వినాయక పూజలు



**చండూరు,31ఆగష్టు,ప్రభాతవార్త:**
చండూరు మున్సిపల్‌లోగల భగత్‌సింగ్ నగర్‌లో ఏర్పాటు చేసిన వినాయక మండపంవద్ద ఆదివారం అనంతుల మల్లేష్ వనిత ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏకాలపు రామచంద్రం,సుధాకర్,రాఘవేందర్,వంశి,గంట శివశంకర్,అనంతుల రోహిత్,పాలకూరి వేదన్వే,పురోహితులు భావండ్ల కొండయ్యలు పాల్గొన్నారు.

## గణనాధుడికి ఘనంగా పూజలు



**కొండమల్లేపల్లి,31ఆగష్టు,ప్రభాతవార్త:**
కొండమల్లేపల్లి మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ప్రతిష్టించిన గణనాధులకు అంగరంగవైభవంగా పూజలు నిర్వహిస్తున్నారు.ఇందులో భాగంగా 5వరోజు,మండల కేంద్రంలోని గణేష్‌నగర్‌లో నెలకొల్పిన గణనాధునికి ఆదివారం కామిశెట్టి సుభాష్ మౌనిక,రావుల శ్రీను రాణి,మునా నాయక్ విజయ దంపతులు ఘనంగా పూజలు నిర్వహించారు.అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో చిలుకూరి జగన్నాథం,జగదీష్,నాగార్జున,వెంకటాచారి,ముడిగ శేఖర్ యాదవ్,వెంకటయ్య,లక్ష్మణ్,అరవింద్,తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు అరెస్టుకు నిరసనగా....

**మర్రిగూడ,31ఆగష్టు,ప్రభాతవార్త:**



మర్రిగూడ మండల పరిధిలోఉన్న సిఐటియు మండల నాయకులను,ఆశా కార్యకర్తలను ఒక్కరోజు ముందే అరెస్టు చేయడం సరికాదని,ప్రభుత్వ అక్రమ అరెస్టులతో,నిర్భంధాలతో పోరాటం ఆగదని సిఐటియు జిలాన సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య ప్రభుత్వాన్ని హెచ్చరించారు.సెప్టెంబర్ 1న ఆశాల న్యాయమైన సమస్యల పరిష్కారానికి హైద్రాబాద్‌కు వెళ్లే ఆశా కార్యకర్తలను ఒకరోజుముందే ఆదివారం పోలీసులు అరెస్టు సరైందికాదన్నారు. సంవత్సరాలనుండి గ్రామాల్లో పేద,మద్యతరగతి ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తూ ,ఎలాంటివ్యాధులు రాకుండా ముందస్తు తగు జాగ్రత్తలు,చర్యలు,అనేక సేవలు చేస్తున్న ఆశాలను రాష్ట్ర పాలకులు గుర్తించకపోవడం వారిని చిన్నచూపు చూస్తున్నారని అన్నారు. సప్టెంబర్ 1న చలో హైద్రాబాద్ కమీషనర్ కార్యాలయం కార్యక్రమంలో వారి న్యాయమైన ప్రభుత్వానికి చెప్పాలని వెళుతున్నవారిని అరెస్టుచేయడం దుర్మార్గమన్నారు.కనీస వేతనం 26వేలు,సమాన పనికి సమాన వేతనం,ఉద్యోగ భద్రత,రిటైర్మెంట్ బెనిఫిట్స్ తదితర సమస్యలపై వెళుతున్నవారిని ముందస్తుఅరెస్టు చేయడం దుర్మార్గమన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు సల్వోజు రామలింగాచారి,మట్టం భాగ్యమ్మ,జంపాల వసంత,ఏర్పుల పద్మ,లపంగి దుర్గమ్మ,లపంగి సబిత,యాదమ్మ, తదతరులు పాల్గొన్నారు.

## రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం..



**మర్రిగూడ,31ఆగష్టు,ప్రభాతవార్త:**
కాంగ్రెస్ అధినేత రాహుల్‌గాంధీ బిహార్ ఎన్నికల అధికారయాత్ర ప్రచార కార్యక్రమంలో భారత ప్రధాని నరేంద్రమోదీ తల్లిపై అనుచిత వ్యాఖ్యలు,అసభ్యకర పదజాలంతో మాట్లాడిన రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మను ఆదివారం స్థానిక బిజెపినాయకులు దగ్ధం చేస్తుండగా,మర్రిగూడ పోలీసులు స్టేషన్‌కు తరలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని అరెస్టులు చేసినా భయపడే ప్రసక్తి లేదని హెచ్చరించారు. రాహుల్‌గాంధీ వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్‌చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చా అధికార ప్రతినిధి యాస అమరేందర్‌రెడ్డి,మండల అధ్యక్షుడు పాత్లావత్ రాజేందర్ నాయక్,సీనియర్ నాయకులు పందుల రాములుగౌడ్,వేనేపల్లి శ్రీనివాసరావు,ప్రధాన కార్యదర్శి చాపల వెంకటేష్,రాకొండ ప్రదీప్‌రెడ్డి,నరసింహాచారి,మామిడి పరుశు రాములు, లింగస్వామి,పంగ యాదయ్య, నాయకులు పాల్గొన్నారు.

## రహదారికి మరమమత్తులు చేయాలి

**గట్టుప్పల్,31ఆగష్టు,ప్రభాతవార్త:**



గట్టుప్పల్‌మండలం అంతంపేటనుండి నామాపురం గ్రామాన్ని కలిపే రహదారి దయనీయ స్థితిలో ఉందని బిజెపి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. నామాపురం,అంతంపేట గ్రామాలు ఒకే ఎంపిటిసి పరిధిలో ఉన్నప్పటికీ ఈ రహదారిపాడైపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.ప్రజల రాకపోకలు,విద్యార్థుల ప్రయాణం,రైతుల రవాణా కష్టసాధ్యమైందని వాపోయారుఈ రహదారిని ఎమ్మెల్యే వెంటనే మరమ్మత్తులు చేయించి ప్రజలకు ఉపశమనం కలిగించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గట్టుప్పల్ మండల బిజెపి అధ్యక్షుడు రావుల ఎల్లప్ప,జిల్లా కార్యవర్గ సభ్యులు కొప్పె దుర్గయ్య,జిల్లా కార్యవర్గ మాజీ సభ్యుడు చిలువేరు దుర్గయ్య,మండల ప్రధాన కార్యదర్శి ఇడం రాజు,బిజెపి కిసాన్‌మోర్చా మండల అధ్యక్షుడు వీరమళ్ల రాజుగౌడ్,మండల నాయకులు మాధగోని భిక్షం,కేంద్రసహాయ ఇన్చార్జ మాధగోని రాజుగౌడ్ పాల్గొన్నారు.




## వడ్డెర యూత్ అసోసియేషన్ కమిటీ అన్నదానం



**గట్టుప్పల్ ప్రభాతవార్త 31**
నల్లగొండ జిల్లా గట్టుప్పల్ మండలం అంతంపేట గ్రామంలో వడ్డెర యూత్ అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యంలో గణేశ మండపం వద్ద భక్తి శ్రద్ధలతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గట్టుప్పల్ ఎస్సై ఎం.సంజీవరెడ్డి విచ్చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "గణేశ చవితి సందర్భంగా యువత ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం ప్రశంసనీయం. అన్నదానం కన్నా గొప్ప దానం మరొకటి లేదు. సమాజంలో అందరూ సత్సంకల్పాలతో ముందుకు వెళితే గ్రామాల అభివృద్ధి, సౌహార్ధం మరింత బలపడతాయి" అని అన్నారు. అనంతరం వడ్డెర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గట్టుప్పల్ ఎస్సై ఎం సంజీవరెడ్డిని శాలువాతో సన్మానించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు, వడ్డెర యూత్ అసోసియేషన్ కమిటీ సభ్యులు, నర్ర రాజు, నర్ర శ్రీను, నర్రా రామ్, నర కృష్ణ, తంగెళ్ల రమేష్, తంగేళ్ల చంటి, తంగేళ్ల ప్రశాంత్, నర మహేష్, నర్ర శ్రీను, నర్ర శివ,నర్ర నేపాల్, నర్ర రాజు, నర్ర శివ, నర్ర వంశీ, ఓర్స్ రమేష్, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వినాయక ప్రత్యేక పూజ నిర్వహించిన కాంగ్రెస్ నాయకుడు



**మునుగోడు ఆగస్టు 31 ప్రభాత వార్త**
మండల కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఆరేళ్ల సైదులు ఆదివారం తన కుటుంబ సభ్యులతో కలిసి బట్లకాల్వలో గల వినాయక మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "మండల ప్రజలకు శుభం చేకూర్చే విధంగా విఘ్నేశ్వరుడు ఆశీస్సులు కలగాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని" ఆకాంక్షించారు.యువతకు జ్ఞానం, బుద్ధి, ధైర్యం ప్రసాదించేలా గణేశుని ప్రార్థించినట్లు తెలిపారు.

## నల్లగొండ ఆర్టీసి మేనేజర్‌కు వినతిపత్రం

**చండూరు,31ఆగష్టు,ప్రభాతవార్త:**



చండూరు బస్టాండ్‌నుండి ఉదయం 6:45కు నల్లగొండకు,అదేవిదంగా సాయంత్రం 6:10కి నల్లగొండనుండి చండూరుకు ప్రత్యేకంగా బస్సులు నడపాలని నల్లగొండ ఆర్టీసి డిపో మేనేజర్‌కు ఆదివారం చండూరు మున్సిపల్ మండల ప్రయాణికులు,విద్యార్థులు వినతిపత్రం అందజేశారు.వెంటనే స్పందించిన ఆయన వారు కోరినవిదంగా బస్సు సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్బంగా విద్యార్థులు,ప్రయాణికులు సంతోషం వ్యక్తం చేస్తూ ఆర్టీసి మేనేజర్‌కు ధన్యవాదాలు తెలిపారు.

# ఘనంగా లక్ష్మీ గణపతి హోమం, భక్తులకు అన్నప్రసాద వితరణ



నార్కెట్పల్లి ప్రభాతవార్త ఆగస్టు 31

శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నార్కట్పల్లి మండల కేంద్రంలో ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో స్థానిక వాసవి భవన్లో ఉత్సవాలు ఎంతో ఘనంగా నిర్వహింపబడుతున్నాయి. నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదివారం గణనాధుని సన్నిధిలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు అనంతరం శ్రీ లక్ష్మీగణపతి హోమం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అర్చకుల వేద మంత్రాలు మధ్య శాస్త్రోక్తంగా హోమం జరిగింది. గణపతి పూజ, నవ గ్రహారాధన, శ్రీ లక్ష్మీ గణపతి హోమం కార్యక్రమాలను అర్చకులు గుండెపుడి జానకిరామ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని దాతల సహకారంతో ఏర్పాటు చేశారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ప్రతిరోజు ఉదయం సాయంత్రం స్వామివారి సన్నిధిలో ఆర్యవైశ్యులంతా ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ ఉత్సవాలను ఎంతో ఘనంగా జరుపుకుంటున్నారు. ఆర్యవైశ్యులు దాతలుగా ముందుకు వచ్చి ప్రతిరోజు సాయంత్రం అల్పాహారం కూడా ఏర్పాటుచేసి భక్తులందరూ భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలలో పాల్గొని అక్కడే భోజనం చేసి వెళ్లేలా వారు ఏర్పాట్లు చేసుకున్నారు. ఆదివారం స్థానిక వ్యాపారవేత్త నల్లగొండ రాంబాబు శిల్ప ల పెళ్లిరోజు సందర్భంగా ఆర్యవైశ్యులకు అల్పాహారం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా కమిటీ సభ్యులు వారికి శాలువాలతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షుడు బిళ్ళ కంటి శ్రీకాంత్ పట్టణ అధ్యక్షుడు పసునూరి శ్రీనివాస్ గౌరవాధ్యక్షుడు ఇడుకుళ్ళ బిక్షమయ్య,మాజీ మండల అధ్యక్షుడు పాల్వాయి భాస్కరరావు, అన్నదాతలు పసునూరి పాండురంగయ్య భాగ్యమ్మ, బిల్లకంటి శ్రీకాంత్ గీత, తడకమళ్ళ రాంబాబు జ్యోతి, శ్రీ వాసవి నిత్యాన్నదాన సత్రం వృద్ధాశ్రమం ట్రస్ట్ నిర్వాహకులు రంగా శేఖర్, మీలా సోమయ్య, శ్రీ శ్రీ వారి జాల వేణుగోపాలస్వామి దేవాలయ చైర్మన్ దోసపాటి ప్రసాద్, ఉత్సవ నిర్వహణ కమిటీ సభ్యులు,ఆర్యవైశ్య మహాసభ వివిధ కమిటీల సభ్యులు, మండల పట్టణ ఆర్యవైశ్యులు,స్థానిక నాయకులు, మహిళా కమిటీ సభ్యులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గుండ్రాంపల్లిలో బీజేపీ సమీక్షా సమావేశం

**రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం!!**

**సెప్టెంబర్ 2న గుండ్రాంపల్లిలో బీజేపీ బహిరంగ సభ!!**

**హాజరుకానున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు**





**చిట్యాల రూరల్, ఆగస్టు 31, ప్రభాతవార్త :** చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలో సెప్టెంబర్ 2న జరగబోయే బహిరంగ సభకు రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు హాజరుకానున్నారని జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి తెలిపారు. ఆదివారం గ్రామంలో నిర్వహించిన జిల్లా, మండల, గ్రామ స్థాయి ముఖ్యనాయకుల సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహించాల్సిన అవసరం ఉందని ఆయన డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 2న గుండ్రాంపల్లిలో రెండు వేలమంది కార్యకర్తలతో భారీ బహిరంగ సభ జరగనున్నట్లు వెల్లడించారు. అనంతరం నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మన్ కీ బాత్ 125వ ఎపిసోడ్‌ను వీక్షించారు. ప్రకృతి విపత్తుల సమయంలో ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది, సైనికులు చేసిన త్యాగస్ఫూర్తిని ప్రధాని మోడీ ఈ కార్యక్రమంలో అభినందించినట్లు తెలిపారు. తదనంతరం కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత రాహుల్ గాంధీ, ప్రధాని మోడీ తల్లి హీరాబేన్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలను బీజేపీ నాయకులు తీవ్రంగా ఖండించారు. రాహుల్ గాంధీ వెంటనే దేశ ప్రజలకు, ముఖ్యంగా మహిళా లోకానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జాతీయ నాయకుడు గోలి మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు వీరెల్లి చంద్రశేఖర్, నూకల వెంకటనారాయణరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు మండల వెంకన్న, విద్యాసాగర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు మైల నర్సింహ్మా, చంద్రశేఖర్ రెడ్డి, మండల అధ్యక్షుడు పీక వెంకన్న, బూత్ అధ్యక్షులు మైల పరమేష్, సోమగోని నర్సింహ్మా తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణం పనులు చేపట్టాలి

చిట్యాల రూరల్, ఆగస్టు 31, ప్రభాతవార్త :



వెలిమినేడు–పిట్టంపల్లి మీదుగా చిన్నకాపర్తి గ్రామానికి వెళ్ళే రహదారి గుంటలు పడి ప్రయాణీకులు ఇబ్బందులు పడుతున్నందున వెంటనే రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించాలని సిపిఎం మండల నాయకులు అరూరి శ్రీను, మెట్టు నర్సింహా డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై పోరాటంలో భాగంగా ఆదివారం మండలంలోని వెలిమినేడు, పిట్టంపల్లి గ్రామాల్లో సీపీఎం ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామాల ఇండ్లమీదుగా 11 కేవీ కరెంటు వైర్లు పోవడం ప్రమాదకరమని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే వెలిమినేడు 65వ జాతీయ రహదారిపై డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేక మురుగునీరు నిల్వ ఉండటంతో దుర్వాసన వ్యాపించి చిరు వ్యాపారులు, ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. వివిధ ప్రజా సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ 1న చిట్యాల తహశీల్దార్ కార్యాలయం ఎదుట జరగనున్న సిపిఎం ధర్నాలో ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మెట్టు పరమేష్, పంది నరేష్, మెట్టు చంద్రయ్య, మల్లేష్, బాతరాజు నర్సింహా, జక్కలి సతీష్, నాతి వెంకట్రామయ్య, సుర్కంటి మోహన్ రెడ్డి, లింగస్వామి, శంభయ్య తదితరులు పాల్గొన్నారు.

## గణనాథుడి మండపం వద్ద అన్నదానం

చిట్యాల రూరల్, ఆగస్టు 31, ప్రభాతవార్త :



గణేష్ నవరాత్రోత్సవాలను పురస్కరించుకుని చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని ఒకటో వార్డులో ప్రతిష్టించిన గణనాథుడి మండపం వద్ద ఆదివారం బియ్యమ్మ ఫౌండేషన్ చైర్మన్ మహమ్మద్ జహంగీర్ సహకారంతో ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులకు ఏర్పాటు చేసిన మహా అన్నసమారాధన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి స్వయంగా వడ్డించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదిదేవుడుగా భక్తుల నీరాజనాలు అందుకునే వినాయకుడి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని విద్యార్థులకు విద్యార్థులు కలగాలని కోరిన కోరికలు తీరాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ జాహెద్, కొత్త స్వామి, మామిడి అశోక్, మామిడి స్వామి, బొమ్మగోని సైదులు, మణికంఠ, హరికృష్ణ, బొమ్మగోని వెంకన్న, కొత్త నాగరాజు, బొమ్మగోని జగదీష్, మామిడి హర్షవర్ధన్, కొత్త చింటూ తదితరులు పాల్గొన్నారు.




## పోగుల యల్లయ్య మృతికి పెద్ది బాల నరసింహగౌడ్ సంతాపం



**కట్టంగూర్,ఆగస్టు 31, ప్రభాతవార్త,** మండల కేంద్రానికి చెందిన పోగుల ఎల్లయ్య గౌడ్ గుండెపోటుతో మృతిచెందడంతో పెద్ది ఫౌండేషన్ వ్యవస్థాపకులు, టిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు పెద్ది బాల నరసింహా గౌడ్ తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎల్లయ్య గౌడ్ మృతదేహంపై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నివాళులు అర్పించిన వారిలో వారిలో నకిరేకల్ మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నరసింహగౌడ్, పోగుల అంజయ్యగౌడ్, మాజీ ఉప సర్పంచ్ అంతటి శ్రీనివాస్ గౌడ్, అయితగోని సైదులు గౌడ్, పోగుల సైదులు గౌడ్, యర్కల మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మండల, పట్టణ నూతన కమిటీల ఎన్నిక



**నార్కెట్పల్లి ప్రభాతవార్త ఆగస్టు 31** తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం, నార్కట్పల్లి పట్టణ శాఖ మరియు మండల శాఖ నూతన కమిటీల ఎన్నిక ఆదివారము మధ్యాహ్నం స్థానిక జి. ఎస్. ఆర్. ఫంక్షన్ హాల్ నందు రాష్ట్ర కార్యదర్శి రాధారపు భిక్షపతి అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నుండి మన హక్కులను సాధించుట కొరకు, ఐక్యత కొరకు సంఘం పటిష్టత చాలా అవసరమని అన్నారు. అనంతరం పట్టణ శాఖ, మండల శాఖ ఎన్నికలు జరిగినాయి. నూతన పట్టణ అధ్యక్షులుగా రాధారపు దేవయ్య, ప్రధాన కార్యదర్శిగా మిడిదొడ్డి నాగరాజు, పదిమంది కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. మండల కమిటీ అధ్యక్షులుగా నిమ్మనగోటి వెంకన్న, ప్రధాన కార్యదర్శిగా మాసంపల్లి సైదులు, 15 మంది కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గంగాధరి వెంకటేశ్వర్లు, జిల్లా గౌరవ సలహాదారులు నిమ్మన గోటి లింగయ్య, జిల్లా నాయకులు తాడూరు చంద్రం, కంభంపాటి సతీష్, రాధారపు రమేష్, బొడ్డుపల్లి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు

**నార్కెట్పల్లి ప్రభాతవార్త ఆగస్టు 31** గణపతి నవరాత్రి ఉత్సవాలను మండలంలోని వివిధ గ్రామాలలో ఘనంగా నిర్వహించారు.ఆదివారం మండలం లోని వివిధ గ్రామాలలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహాల వద్ద ప్రత్యేక పూజలు, అర్చనలు, కాలనీల లో అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మరియు సన్ షైన్ కాలనీ ప్రెసిడెంట్ కొప్పురామ్, నక్షత్ర టవర్స్ మరియు శివ సాయి టవర్స్ గణపతి ఉత్సవాల్లో పాల్గొన్నారు. అనంతరం అన్న ప్రసాదం కార్యక్రమము డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి దంపతులు, రఘురామ్ మూర్తి , అపర్ణ దంపతుల దత్రుత్వం తో నిర్వహించారు. కార్యక్రమములో నాగేంద్ర ప్రసాద్ దంపతులు, కర్ణాకర్ రెడ్డి దంపతులు, కశ్యప్ దంపతులు,ఉమా మహేశ్వర దంపతులు, సుభాష్ దంపతులు, రవికుమార్ దంపతులు, లింగస్వామి దంపతులు, కార్తీక్ దంపతులు, శివ దంపతులు, శ్రీకాంత్ దంపతులు, సుందర దంపతులు, కాలనీల వాసులు, స్థానికులు ఘనంగా కాలనీలో వినాయక ఉత్సవాలలో పాల్గొన్నారు.

# ఎస్ టి కాలనీ సమస్యలు పరిష్కరించాలి

### సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు డిమాండ్

**నల్గొండ రూరల్ ఆగస్టు 31, ప్రభాత వార్త:** నల్గొండ పట్టణంలోని మూడో వార్డు శేషమ్మ గూడెం పరిధిలో ఉన్న ఎస్టీ కాలనీ లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య కోరారు. ఆదివారం సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సమస్యల సర్వేలో భాగంగా మూడో వార్డు ఎస్టి కాలనీ సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ ప్రాంతంలో అత్యధికులు ఎస్సీ ఎస్టీ వెనుకబడిన తరగతులు ప్రజలు నివసిస్తున్నారని వారికి కావలసిన మౌలిక సదుపాయాలు మంచినీరు రావడంలేదని అందుకోసం గతంలో అధికారులను కలిసిన సందర్భంలో పైప్ లైన్ వేశారు ఇంటింటికి నల్ల కనెక్షన్ ఇవ్వలేదని అన్నారు. మెయిన్ రోడ్డు వెంట త్రి ఫేస్ విద్యుత్ లైన్ ఉందని ఇండ్ల వద్దకి సింగల్ ఫేస్ విద్యుత్ లైన్ ఉందని దాన్ని మార్చి అంతటా త్రీఫేస్ లైన్ వేయాలని కోరారు. అనేక చోట్ల విద్యుత్తు లైట్లు వెలగడం లేదని, రోడ్డు వెంట వరద నీరు ప్రవహిస్తుందని ప్రజలు తీవ్ర సౌకర్యాలకు గురవుతున్నారని అన్నారు. పాఠశాలలో ప్రహరీ గోడ లేదని పిచ్చి మొక్కలు పెరిగి దోమలు వ్యాప్తి చెందుతున్నాయని అన్నారు. రైతు వేదిక పక్కన హిందూ స్మశాన వాటికకు ప్రహరీ గోడ నిర్మించాలని దహన వాటికలు స్నానపు గదులు ఏర్పాటు చేయాలని కోరారు. గ్రామపంచాయతీ ఉన్న కాలంలో ఇండ్లకు వేసిన ఇంటి నెంబర్ ఆధారంగా మున్సిపల్ అధికారులు అసెస్మెంట్ చేసి 202526



నుండి కొత్త ఇంటి నెంబరు వేసి డిమాండ్ నోటీసు ఇవ్వాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఆగస్టు ఒకటి నుండి పట్టణంలో వివిధ వార్డులలో స్థానిక సమస్యలపై సర్వేలో వచ్చిన సమస్యలన్నింటిపై సెప్టెంబర్ 1న సోమవారం మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరుగుతుందని పట్టణ వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై జరుగుతున్న ధర్నాలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శి రుద్రాక్ష రామ చంద్రయ్య, శాఖ సభ్యులు నకరికంటి బూర జానయ్య, పెద్ది చంద్రయ్య, బూర సత్తయ్య కొండ సైదమ్మ పేరేపల్లి పాపయ్య గోలి లక్షి ౖ నర్సింగ్ రవి, బూర సత్తెమ్మ నామ శాంతయ్య తదితరులు పాల్గొన్నారు

## జీవన తాత్వికత తెలిసిన కవి మునాసు వెంకట్

నల్లగొండ ప్రభాతవార్త ఆగస్టు 31 :



ప్రకృతితో మమేకమై జీవన తాత్వికతను తన కవిత్వంలో నేర్పుగా ఆవిష్కరించగల కవి మునాసు వెంకట అని ప్రజా కవి ఎమ్మెల్సీ గోరటి వెంకన్న అన్నారు. సృజన సాహితీ ఆధ్వర్యంలో ఆదివారం గుత్తా సుఖేందర్ రెడ్డి నివాసంలో నల్లగొండకు చెందిన ప్రముఖ కవి మునాసు వెంకట్ రచించిన దాపు కవితా సంపుటి పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా గోరటి వెంకన్న మాట్లాడుతూ అస్తిత్వ ఉద్యమాలలో దళిత బహుజన కవిత్వాన్ని సుసంపన్నం చేసిన కవుల్లో మునాసు వెంకట్ ముందు వరుసలో ఉంటాన్నారని అభిప్రాయపడ్డారు. దాపు కవిత్వ పుస్తకాన్ని విజయ డైరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి ఆవిష్కరించారు. డాక్టర్ బెల్లి యాదయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రముఖ విమర్శకులు అంబటి సురేంద్ర రాజు మాట్లాడుతూ అట్టడుగు వర్గ జీవితాలతో అంతర్జాతీయ స్థాయి కవిత్వం రాసిన వారు మునాసు వెంకట్ అని కొనియాడారు. విమర్శకులు గుంటూరు లక్మీ నరసయ్య మాట్లాడుతూ నవ్యమైన అభివ్యక్తితో తనదైన శైలిలో కవిత్వం రాసిన మునాసు వెంకట్ కవిత్వం తెలుగు సాహిత్యం ఉన్నంతకాలం అజరామరం అన్నారు . కార్యక్రమంలో డాక్టర్ సుంకిరెడ్డి నారాయణరెడ్డి, కవి గాయక సిద్ధార్థ, బైరెడ్డి కృష్ణారెడ్డి, డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య, భానుశ్రీ కొత్వాల్, పెరుమాళ్ళ ఆనంద్, అంబటి వెంకన్న, తుల శ్రీనివాస్, మేరెడ్డి యాదగిరి రెడ్డి, శీలం భద్రయ్య, బోధనం నర్సిరెడ్డి, పగడాల నాగేందర్, భూతం ముత్యాలు, సాగర్ల సత్తయ్య, కస్తూరి ప్రభాకర్,మాదగాని శంకరయ్య, బండారు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మన పాఠశాలను మనమే అభివృద్ధి చేసుకుందాం

నల్లగొండ, ప్రభాతవార్త, ఆగస్టు 31 :

మన పాఠశాలలను మనమే అభివృద్ధి చేసుకుందాం అనే నినాదంతో విద్యార్థుల తల్లిదండ్రులు ముందుకు వచ్చారు. నల్లగొండ పట్టణం పరిధిలోని గంగా వారి గూడెం లో ఉన్న ఎస్సీ గురుకుల పాఠశాల ఆవరణలో గడ్డి బాగా పెరగడంతో విద్యార్థుల తల్లిదండ్రులు అంతా కలిసి దాతృత్వాన్ని ప్రదర్శించారు. పాఠశాలలో జనభ్యసిస్తున్న ఐదవ తరగతి విద్యార్థుల తల్లి దండ్రులం ఆదివారం పాఠశాలకు వెల్లి అక్కడ గడ్డి బాగా పెరగడంతో రూ. 2 వేలతో గడ్డి మందు తెచ్చి టీచర్స్ కి అందజేశారు. కావున ప్రతి ఒక్క తల్లిదండ్రులు వచ్చినప్పుడు మన పాఠశాల అభివృద్ధి కోసం, మన పిల్లల



బంగారు భవిష్యత్ కోసం మనమే దాతలమవుదామని పిలుపునిచ్చారు. పాఠశాలకు వచ్చిన ప్రతి ఒక్కరు ఏదో ఒక పండ్ల మొక్కలను తెచ్చి ఇద్దాం, ప్రకృతి పండ్లను ప్రసాదిద్దామని కోరారు. కార్యక్రమంలో దాతలు ప్రభాకర్, రవి కుమార్, సుధాకర్, అంజయ్య, నాగయ్య, సత్యనారి, శ్రీధర్, రామ లింగయ్య, సైదులు, రజిత, తదితరులున్నారు.




## ముగిసిన జిల్లా స్థాయి పోటీలు

నల్లగొండ ప్రభాతవార్త ఆగస్టు 31 :



తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో జాతీయ క్రీడా దినోత్సవ వారోత్సవలలో (23 31వరకు)భాగంగా ఆదివారం చివరి రోజు నిర్వహించిన జిల్లా స్థాయి హాకీ పోటీలు నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా నల్గొండ జిల్లా హాకీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఇమామ్ కరీం, ఉపాధ్యక్షుడు రాఘవేంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాఘవేంద్ర మాట్లాడుతూ నల్గొండలో ఆస్ట్రో టర్ఫ్ గ్రౌండ్ ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. త్వరలో రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా గెలిచిన క్రీడాకారులకు కప్ లు అందించారు. అదేవిధంగా జిల్లాలో ఉత్తమ పోలీస్ గా విధులు నిర్వహిస్తున్న సీనియర్, జాతీయ హాకీ క్రీడా కారుడు ఫారుక్ ని సన్మానించారు. కార్యక్రమంలో అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ అజీజ్, హాకీ కోచ్ యావర్, ముబీన్ జాకీర్, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ జి కళాశాలలో అతిథి అధ్యాపకుల కోసం దరఖాస్తుల ఆహ్వానం

నల్లగొండ, ప్రభాతవార్త, ఆగస్టు 31 :



నాగార్జున ప్రభుత్వ కళాశాలలో ఉన్న ఖాళీ అధ్యాపక పోస్టులను అతిథి అధ్యాపకులతో భర్తీ చేస్తున్నట్లు ప్రిన్సిపాల్ డా. సముద్రాల ఉపేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 2 సాయంత్రం 4గంటలలోగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవా లని, సెప్టెంబర్ 3 ఉదయం 10గంటలకు కళాశాలలో ఇంటర్వ్యూలు ఉంటాయాని వెల్లడించారు. తెలుగు 2, వాణిజ్యశాస్త్రం 2, జంతుశాస్త్రం, ఆర్థిక శాస్త్రం ఒకటి, కంప్యూటర్ సైన్స్ 2 ఖాళీలున్నట్లు తెలిపారు.ఆసక్తిగల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఇంటర్వ్యూకు ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని తెలిపారు. డెమో, ఇంటర్వ్యూల ఆధారంగా ఎంపిక ప్రక్రియ జరుగుతుందని తెలిపారు. ఓసి, బీసీలు సంబంధిత పోస్ట్ గ్రాడ్యుయేషన్ సబ్జెక్టులో కనీసం 55 శాతం మార్కులు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు కనీసం 50శాతం మార్కులు కల్గి యుండాలని అన్నారు. పిహెచ్. డి, నెట్, సెట్ ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుందని అన్నారు.

## గణనాథుడి వద్ద అన్నదాన కార్యక్రమం

**నల్లగొండ, ప్రభాతవార్త, ఆగస్టు 31:** గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం నల్గొండ పట్టణంలోని ఫ్లైఓవర్ వద్ద ఏర్పాటుచేసిన వినాయకుని విక్రమ్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఫ్లై ఓవర్ సేన శ్రీరామ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహం వద్ద



ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమానికి భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. కార్య క్రమంలో విగ్రహ దాతలు చిగుర్ల సురేష్, లలిత, సింగం శ్రీనివాస్, శ్రీలత, తేరేటిపల్లి శ్రీనివాసులు, సుజాత, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ కొండూరు సత్యనారాయణ, యూత్ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## వార్త కథనానికి స్పందించిన పోలీసు అధికారులు.....!!

ప్రభాతవార్త కేతేపల్లి ఆగస్టు 301

కేతేపల్లి గ్రామ శివారులో కల్తీ దాన తయారీ జరుగుతోందని వార్తా పేపర్లు కథనం వచ్చిన వెంటనే జిల్లా పోలీసు, పశుసంవర్ధక శాఖలు వేగంగా స్పందించాయి,డీఎస్పీ శివరాం రెడ్డి ఆధ్వర్యంలో కేతేపల్లి ఎస్సై బృందం తక్షణమే దర్యాప్తు చేసి నిందితులను పట్టుకుంది,కల్తీ దాన నిల్వలను స్వాధీనం చేసుకొని, కోళ్ల ఫార్మ్ యాజమాన్యాలను అప్రమత్తం చేశారు,జిల్లా అధికార పోలీస్ యంత్రాంగం ప్రజలకు హామీ ఇస్తూ, ఆరోగ్య భద్రతకు హాని కలిగించే కల్తీ వ్యాపారాలపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది,భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా ప్రత్యేక మానిటరింగ్ కమిటీలు ఏర్పాటు చేసి పర్యవేక్షణ మరింత కఠినతరం చేయాలనిపోలీస్ యంత్రాంగం నిర్ణయం తీసుకుందనీ డీఎస్పీ తెలిపారు,వార్త పేపర్ లో కథనం రావడంతో తక్షణమే స్పందించి, చర్యలు తీసుకోవడం ద్వారా, ప్రజా ఆరోగ్య రక్షణకు జిల్లా అధికారులు కట్టుబడి ఉన్నారని ఈ ఘటన మరోసారి నిరూపించిన పోలీస్ యంత్రాంగం, దాన కల్తీ చేసిన కేటుగాళ్లను అరెస్టు చేసి జైలుకు పంపడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# రోడ్డుపై నీళ్ళతో ఇంకెన్ని రోజులు ఇబ్బందులు పడాలి

సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి

బీబీనగర్, ఆగస్టు 31 ప్రభాతవార్త:

ఏయిమ్స్ హాస్పిటల్ కి వెళ్లే సర్వీస్ రోడ్ లో నిల్వ ఉన్న నీళ్లతో ఇంకెన్ని రోజులు ఇబ్బందులు పడాలని పరిష్కరించే అధికారులు, ప్రజాప్రతినిధులు జిల్లాలో ఉన్నట్టా? లేనట్టా? అని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రశ్నించారు. ఆదివారం బీబీనగర్ లో సిపిఎం బీబీనగర్ పట్టణ కమిటీ పంజాల జంగయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో చంద్రారెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలతో ఎయిమ్స్ హాస్పిటల్ కి వెళ్లే ప్రధాన రహదారి వెంట ఉన్న సర్వీస్ రోడ్ లో నీళ్లు నిలువ ఉండడంతో వాహనదారులకు, పాదాచారులకు తీవ్రమైన ఇబ్బందులు ఎదురవుతున్నప్పటికీ అధికారులు గానీ టోల్ ప్లాజా యాజమాన్యం గాని స్థానిక ఎమ్మెల్యే గానీ పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. నిత్యం వందలాది మంది రోగులు సర్వీస్ రోడ్డు వెళ్లే ప్రయాణికులు అనేక అగచాట్లు పడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్థానిక ఎమ్మెల్యే నీళ్లు నిలువ ఉన్న ప్రదేశాన్ని పరిశీలించి ప్రత్యామ్నాయ చర్యలు తక్షణమే తీసుకోవాలని డిమాండ్ చేశారు. సర్వీస్ రోడ్డు అక్కడ డౌన్ కావడంతో నీళ్లు నిలుస్తున్నాయని, భవిష్యత్తులో కూడా చిన్న వర్షాలు పడ్డా నీళ్లు నిలిచే ప్రమాదం ఉన్నదని దీనికి శాశ్వత పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని అన్నారు. బీబీనగర్ లో కెమికల్ పరిశ్రమలు వెదజల్లే




కాలుష్యం వల్ల ఇబ్బందులు పడుతున్న ప్రజలు ఆందోళన చేసినప్పుడల్లా అధికారులు హడావిడి చేస్తున్నారు తప్ప శాశ్వత పరిష్కారం చేయట్లేదని అన్నారు. సంబంధిత కెమికల్ పరిశ్రమల యాజమాన్యాలు ఈటీపీ ప్లాంట్లు ఏర్పాటు చేసుకుని జల కాలుష్యాన్ని అరికట్టాలని, వాయు కాలుష్యం లేని ఉత్పత్తిని కొనసాగించాలని అన్నారు. స్థానిక పరిశ్రమల్లో స్థానికులకు ఉద్యోగాలు కల్పించాలని లేదంటే పరిశ్రమలు ఎదుట సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళనలు చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి ఓవల్దాస్ సతీష్, నాయకులు బందారు శ్రీరాములు, ఓవల్దాస్ హరికృష్ణ, కుక్కునూరు శ్రీనివాస్ రెడ్డి, కోవల్దాస్ కొండల్, కుమ్మరి రాజు, దండెబోయిన శ్రీశైలం, చెంచెల సురేందర్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణానికి సహకరించాలి

భువనగిరి రూరల్ ఆగస్టు 31 ప్రభాతవార్త :

భువనగిరి పట్టణంలోని కిసాన్ నగర్ లో గల ముదిరాజ్ ల కుల దేవత శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణానికి ప్రతి ఒక్కరు సహకరించాలని మాజీ మున్సిపల్ చైర్మన్, ముదిరాజ్ సంఘం నాయకులు పెంట నరసింహ పిలుపునిచ్చారు. ఆదివారం ఆలయం వద్ద నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణంలో ముదిరాజ్ కులస్తులు ఆలయ అభివృద్ధికి సహకరించాలని అన్నారు. ఆలయ అభివృద్ధికి పట్టణంలోని అన్ని వార్డులనుండి ఇద్దరు ముగ్గురు చొప్పున సమన్వయ కమిటీని ఈనెల 14న ఎన్నుకోనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ముదిరాజ్ నాయకులు



ఇట్టబోయిన గోపాల్, సాదు విజయకుమార్, కొలుపుల వివేకానంద, ఎనబోయిన జహంగీర్, నీల శ్రీనివాస్, గుర్రాల మల్లేష్, యాట నాగరాజు, ఉడుత భాస్కర్, శాగంటి నరసింహ, దొప్ప వెంకటేష్, కొలుపుల నాగరాజు, జరిగే శంకర్, కృష్ణ, కూర శేఖర్, గుర్రాల శివ నాగేందర్, కనుక బాలరాజు, మంద నర్సింగ్, చంద్రశేఖర్, బండి మహేష్ పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనాలు షురూ

కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు

బీబీనగర్, ఆగస్టు 31 ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని పెద్ద చెరువులో గణేష్ నిమజ్జనాలు షురూ అయ్యాయి. భాద్రపద మాసంలో శుక్లపక్ష చతుర్ధశి రోజు ఈనెల 27న గణేష్ చతుర్థశి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. మండల వ్యాప్తంగా భక్తులు పది రోజుల పండుగలో గణేష్ విగ్రహాలను ఇంటిలో మండపాలలో ప్రత్యేక పూజలు హారతులు భక్తి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సెప్టెంబర్ 7న చంద్రగ్రహణం ఉండడంతో సెప్టెంబర్ 6 అనంత చతుర్దశి రోజు నా నిమజ్జనాలు పూర్తి చేయాలని పండితులు సూచిస్తున్నారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా ఆదివారం ఐదవ రోజు కావడంతో మండల వ్యాప్తంగా భక్తులు ఏర్పాటు చేసుకున్న వినాయక విగ్రహాలను తీసుకుని వచ్చి బీబీనగర్ పెద్ద చెరువులో నిమజ్జనం చేస్తున్నారు. బీబీనగర్ పరిసర ప్రాంతాల నుండి కూడా పెద్ద ఎత్తున గణేష్ విగ్రహాలను పెద్ద చెరువులో నిమజ్జనాలు చేస్తున్నారు. నిమజ్జనం కోసం అధికారులు అన్ని ఏర్పాట్లు ఇప్పటికే పూర్తి చేశారు. చెరువు వద్ద నిమజ్జనం సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఊరేగింపు సందర్భంగా విద్యుత్ తీగల తో ఎలాంటి ఇబ్బంది కలగకుండా విద్యుత్ అధికారులు తగిన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిమజ్జనం కోసం క్రేన్ ను ఏర్పాటు చేసినట్లు సిఐ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. చివరి రోజున బీబీనగర్ మండల తో పాటు చుట్టుపక్కల మండలాల నుండి హైదరాబాద్ పరిసర ప్రాంతాల నుండి ఎక్కువ విగ్రహాలు వచ్చే అవకాశం ఉండడంతో మూడు క్రేన్ లను



ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నిమజ్జనం సమయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎస్ఐ, పోలీస్ సిబ్బంది షిఫ్ట్ ల వారిగా పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. పోలీస్ యంత్రాంగం తో పాటు రెవెన్యూ, విద్యుత్ శాఖ, అధికారులతో పాటు అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉండి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పెద్ద చెరువు ఒకపక్క అలుగు పోయడంతో పెద్ద ఎత్తున యువకులు, పిల్లలు చెరువు వద్దకు వచ్చే అవకాశం ఉన్నందున ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నిమజ్జనం సమయంలో ఎలాంటి డీజే లకు అనుమతులు లేవని తెలిపారు. భక్తులు, ముఖ్యంగా యువకులు గణేష్ విగ్రహాల నిమజ్జనాలు భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. నిమజ్జనం సమయంలో చిన్న పిల్లలను ఒంటరిగా పంపకుండా తమ కుటుంబ సభ్యులతో వచ్చి నిమజ్జనం చేసే విధంగా చూసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గణేష్ నిమజ్జనాలు శాంతియుత వాతావరణంలో సాఫీగా సాగేలా ప్రతి ఒక్కరు సహకరించాలని సిఐ ప్రభాకర్ రెడ్డి తెలిపారు.

## పేద కుటుంబానికి ఆర్థిక సహాయం

భువనగిరి , ఆగస్టు 31 ప్రభాతవార్త:

సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ అమలు చేస్తున్న ఇందిరమ్మ రాజ్యం , ప్రజా పాలనలో భాగంగా పేదలకు విపత్తు సమయంలో అండగా నిలిచే సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మరో సహాయం అందింది. భువనగిరి మండలం నందనం గ్రామ పరిధిలోని సింగిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన కడమంచి శివశంకర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్నాడు. అతని వైద్య ఖర్చుల కోసం స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేశారు. ప్రభుత్వం, బాధితుడికి రూ.40 వేల ఆర్థిక సాయం మంజూరు చేసింది. ఈ చెక్కును కాంగ్రెస్ పార్టీ నాయకులు మొలుగు లక్ష్మయ్య లబ్ధిదారుని కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మొలుగు రాములు, గూడూరు సత్తిరెడ్డి, బొడిగ బాలరాజు, సిద్ధగొని బిక్షపతి గౌడ్, మట్ట లక్ష్మయ్య గౌడ్, చేగురి ఈశ్వరయ్య, సిద్ధగోని అంజమ్మ, మట్ట శోభ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## బీరప్ప దేవాలయం అభివృద్ధికి కృషి

బీబీనగర్, ఆగస్టు 31 ప్రభాతవార్త:



బీరప్ప దేవాలయం అభివృద్ధి వరకు కృషి చేస్తామని ఆలయ నూతన కమిటీ అధ్యక్షులు బండారి బాలయ్య ఉపాధ్యక్షులు మంగ అశోక్ లు పేర్కొన్నారు. మండల కేంద్రంలో ఆదివారం బీరప్ప ఆలయ నూతన కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ ప్రధాన కార్యదర్శిగా బండ శంకర్, కోశాధికారి దావాడి రాజు, సహాయ కార్యదర్శులుగా బండారి శ్రీశైలం, సోమ సురేష్, మంగ సంజీవ, దవాడి ఆంజనేయులు, దవాడి సతీష్, కార్యవర్గ సభ్యులుగా మంగ శ్రీశైలం, బండ ఆంజనేయులు, కుక్కల కొండ వేణు, బండ బీరప్ప, మంగ లింగేష్, గుమ్మల బాలరాజు, పిడుగు మల్లేశం లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయం అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. తమపై నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## మోత్కూరు వర్తక వ్యాపార సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

మోత్కూర్ ఆగస్టు 31 ప్రభాతవార్త

మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని ఎల్ ఎన్ గార్డెన్ లో ఆదివారం మోత్కూర్ వర్తక వ్యాపార సంఘం నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షునిగా సోమ వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నుకోగా, ప్రధాన కార్యదర్శిగా కారుపోతుల శ్రీనివాస్ గౌడ్, కోశాధికారిగా గౌరు సత్యనారాయణ, సహాయ కోశాధికారిగా లింగాల జైపాల్ రెడ్డి, పి ఆర్ ఓ గా గుర్రం మోహన్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా అల్లాడి సోమేశ్వర్, కొల్లోజు శివకుమార్, సోమ సంతోష్ కుమార్, పాశం రవీందర్ రెడ్డి, అవిశెట్టి ముత్యం, సహాయ కార్యదర్శులుగా గూడూరు సత్యనారాయణ రెడ్డి, సోమ సందీప్, బాదం శ్రీధర్, బద్దం నాగార్జున రెడ్డి, మాశెట్టి వెంకన్న, కొమ్ము సైదులు, చీమల వీరస్వామి, జెల్లా సంపత్ కుమార్, గౌరవ సలహాదారులుగా గౌరు శ్రీనివాస్, తీపిరెడ్డి సోమిరెడ్డి, బుక్క విశ్వనాథం, ఇరుకుల వెంకన్న, పులిసాని పిచ్చిరెడ్డి అక్కెనపల్లి వెంకటేశ్వర్లు గౌరు చంద్రశేఖర్, ఎం బిక్షపతి తో పాటు 30 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. మోత్కూర్ పట్టణం లోని వివిధ రకాల వర్తక, వ్యాపార సముదాయాల నుంచి ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో అన్ని రంగాల వ్యాపారస్తులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆలోచన విధానాలను ప్రజలకు వివరించాలి


బీబీనగర్, ఆగస్టు 31 ప్రభాతవార్త:



భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానాలను ఆశయాలను ప్రజలకు వివరించాలని మాజీ ఎంపిటిసి కడెం చంద్రశేఖర్ పేర్కొన్నారు. మండలంలోని కొండమడుగు గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి 11వ జ్ఞానమాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను అనుసరించి యువత ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని తెలిపారు. నేటి యువత మహనీయుల అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోకొండమడుగు ఎమ్మార్పీఎస్ గ్రామశాఖ అధ్యక్షులు కాడిగళ్ల బాబురావు, ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షుడు చిన్నగళ్ల అశోక్, దేవస్థాన కమిటీ మాజీ ఛైర్మన్ భూషపాక మల్లేశ్, మొల్లగం బాలనర్సింహ్మా, సీనియర్ నాయకులు మంద అశోక్, మంద ఉప్పలయ్య, చిన్నగళ్ల లక్ష్మీనారాయణ, చిన్నగళ్ల శంకర్, కాడిగళ్ల రాములు, మంద శ్రీశైలం, బొడ్డు శివబాబు, మంద భాస్కర్, కాడిగళ్ల చిలుకయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైదేహి టౌన్ షిప్ లో గణేష్ లడ్డుకు 3 లక్షలు

మిర్యాలగూడ. ఆగస్టు 31 ప్రభాతవార్త



పట్టణంలోని వైదేహి టౌన్ షిప్ లో గణేష్ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం వినాయక స్వామి వారి చేతిలో లడ్డు కి వేలం నిర్వహించగా గ్రీన్ బకెట్ బిర్యానీ నిర్వాహకులు కోట్ల ద్రోణయ్య మంగ దంపతులు రూ. 3 లక్షలకు పాట పాడి దక్కించుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు వింజం శ్రీధర్, పుట్ట కమలాకర్ రెడ్డి, పుట్ట కరుణాకర్ రెడ్డి, మిద్దెల శ్రీనివాస్, కంచర్ల మురళి, జొన్నలగడ్డ శ్రీనివాస్ రెడ్డి, బొగ్గారావు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తా

డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి.

త్రిపురారం. ప్రభాతవార్త:

తనకు జన్మనిచ్చిన ఊరి రుణం తీర్చుకునేందుకు తాను ఉన్నత ఉద్యోగంలో ఉన్నప్పటికీ తనవారికి ఏదో చేయాలనే సంకల్పంతో రఘువీర్ యువసేన ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని అల్వాల జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ ఉమ్మడి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని నీలాయిగూడెం గ్రామంలో సామాజిక సేవ స్ఫూర్తితో గ్రామంలో అత్యంత వెనుకబడిన 93 మంది నిరుపేదలకు రూ 4,65,000/ల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ గ్రామంలో జన్మించిన తాను జీవితంలో స్థిరపడి ఉన్నత్యోద్యోగిగా ఉన్నప్పటికీ ఇక్కడ ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి అందరి సహకారంతో కృషి చేస్తానన్నారు. అదేవిధంగా గ్రామంలోని నిరుపేదలకు ప్రతినెల 1000 రూపాయలు చొప్పున జీవితకాలం అందజేస్తానన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలలో గ్రామంలోని అన్ని వర్గాల యువతను కలుపుకొని ముందుకెళ్తానని గ్రామ అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తానన్నారు. గ్రామస్తులందరూ తమ కుటుంబ సభ్యులని వారికి ఎలాంటి అవసరము, ఆపద వచ్చిన తన వంతు సహకారం అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో గజ్జె ల సైదిరెడ్డి, వేముల నాగయ్య, గుండెడ్డి వెంకటరె డ్డి, శ్రీనివాస్ రెడ్డి, తిరుమలరెడ్డి, వెంకటయ్య, సందీప్, శ్రీను తదితరులు న్నారు.

## జీవితం ప్రజాసేవలో గడపాలి

మిర్యాలగూడ. ఆగస్టు 31 ప్రభాతవార్త



విశ్రాంత ఉద్యోగులు తమ శేష జీవితం ప్రజాసేవలో గడపాలని రాజ్యసభ సభ్యులు బడుగు లింగయ్య యాదవ్, మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కరరావు, నోముల భగత్ కుమార్ , రాష్ట్ర గొర్రెలు మేకల పెంపకం దారుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ లు అన్నారు. ఆదివారం పట్టణంలోని శ్రీమన్నారాయణ ఫంక్షన్ హాల్ నందు బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సర్గాల వెంకన్న యాదవ్ ఉద్యోగ విరమణ సన్మానోత్సవ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. 29 సంవత్సరాలు ఉపాధ్యాయ వృత్తిలో ఎంతోమంది విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దిన వెంకన్న ఆదర్శ నీయుడు అన్నారు. వెంకబడిన వర్గాల అభ్యున్నతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు జూలకంటి రంగారెడ్డి, తిప్పన విజయసింహారెడ్డి, యాదవ ఉద్యోగుల సంఘం మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షులు గుడిపాటి కోటయ్య. కట్టబోయిన శ్రీనివాస్ యాదవ్ గంగుల బిక్షం, యాదవ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అర్వ అశోక్, దారం మల్లేష్ యాదవ్, యాదవ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొబ్బల గోపాలకృష్ణ, చీర పంకజ్ యాదవ్ ,జవాజి వెంకటేశం,పగిడి రామలింగయ్య, సైదిరెడ్డి,ముచ్చర్ల ఏడుకొండలు. సోమనబోయిన సుధాకర్.మండలి రవికుమార్, దొంకదోకుల వెంకటేశ్వర్లు, మెండె వెంకట్, చల్లా రవికుమార్, విష్ణు కుమార్, అశోక్ కుమార్, కట్టెబోయిన సైదులు, నడ్డి బాలరాజు, జంగా లక్షణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా గణేష్ నవరాత్రి మహోత్సవ వేడుకలు

త్రిపురారం. ప్రభాతవార్త:



గణేష్ నవరాత్రుల సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలోని శాంతినగర్ లో గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి సంప్రదాయ బద్ధంగా, భక్తిశ్రద్ధలతో ఆశేషంగా పాల్గొన్న భక్తజన బృందం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఐదవ రోజు కార్యక్రమాలను మండల కేంద్రంలోని వివిధ రాజకీయ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించి పూజలు చేశారు. అనంతరం దాతల సహకారంతో మహా అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గౌరవ సలహాదారు అనుముల శ్రీనివాస్ రెడ్డి, స్థానిక తాజా మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డి, నాయకులు అనంతరెడ్డి, వెంకట్ రెడ్డి, రమేష్, మహేష్, అభిమల్ల వెంకటేశ్వర్లు( పండు), నగిరి శ్రీను తదితరులున్నారు.

## పోలీసు శాఖలో జాఫర్ సేవలు అభినందనీయం

డిఎస్పి రాజశేఖర్ రాజు




మాడుగులపల్లి, ఆగస్టు 31ప్రభాత వార్త

పోలీసు శాఖలో కానిస్టేబుల్ గా బాధ్యతలు చేపట్టి 37 సంవత్సరాల పాటు విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేసి, మాడుగులపల్లి ఎఎస్ఐ గా పదవి విరమణ పొందిన ఎం డి జాఫర్ సేవలు అభినందనియమని మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్ రాజు అన్నారు. ఈ సందర్భంగా మండల పోలీసు కార్యాలయం లో ఎస్ ఐ కృష్ణయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమం లో జాఫర్ దంపతులను రూరల్ సీ ఐ ప్రసాద్, ఎస్ ఐ క్రిష్ణయ్య లతో కలిసి సన్మానించారు.కార్యమ్రంలో ఎఎస్ఐ వెంకటేశ్వర్లు, శ్రీకాంత్ రెడ్డి, సైదులు, పోలీస్ సిబ్బంది మొదలగువారు పాల్గొన్నారు.

## వినాయకుడి ప్రత్యేక పూజలు

మాడుగులపల్లి, ఆగస్టు 31ప్రభాత వార్త



గణేష్ చతుర్థి ఉత్సవాలలో భాగంగా 5 వ రోజు వినాయకుడి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న మండల విద్యాధికారి సీ ఎచ్ వెంకటమ్మ. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూభక్తులకు విఘ్నాలు తొలగి, విద్యార్థులు చక్కటి విద్యానభ్యసించేలా, ప్రజలు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్థిల్లే విదంగా చూడాలని వినాయకుడిని కోరుకున్నట్లు తెలిపారు.

## మిర్యాలగూడ వార్త

## విద్యుత్ నియంత్రిక సామర్థం పెంపు పట్ల హర్షం

మిర్యాలగూడ. ఆగస్టు 31 ప్రభాతవార్త:



మిర్యాలగూడ మండలం కిష్టాపురం గ్రామంలో రైతుల, గ్రామస్తుల అవసరాల నిమిత్తం గత కొన్నేళ్ళ క్రితం ఏర్పాటు చేసిన 10 హెచ్.పి సామర్థం గల విద్యుత్ నియంత్రిక స్థానంలో 25 హెచ్.పి( సింగిల్ ఫేస్ ) సామర్థం గల విద్యుత్ నియంత్రితను ఆదివారం ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఉన్న విద్యుత్ నియంత్రిక గ్రామస్తుల రైతుల అవసరాలు తీర్చలేకపోవడంతో సమస్యను ఎమ్మెల్యే బ త్తు ల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్) దృష్టికి తీసుకెళ్లగా దీనిపై విద్యుత్ ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరించడం పట్ల గ్రామస్తులు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు సా రెడ్డి శంకర్ రెడ్డి లు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

## అన్న ప్రసాద వితరణ లో పాల్గొన్న జానకి రామ్ రెడ్డి

మిర్యాలగూడ. ఆగస్టు 31 ప్రభాతవార్త



పట్టణం లోని 25వ వార్డు కృష్ణ కాలనీ లోని శివాజీ నగర్, సంతోష్ నగర్ ప్రాంతాల్లోని వినాయక మండపాల వద్ద ఆదివారం చేపట్టిన అన్న ప్రసాద పంపిణీ ని వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ గోదాల జానకి రామ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ హితమైన మట్టి విగ్రహాలను ఏర్పాటుచేసి పూజించడం పట్ల కమిటీ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రాథోడ్, దీప సైదిరెడ్డి, శంకర్, రమేష్, యశ్వంత్ శ్రీకాంత్, సాయి, వంశీ తదితరులు పాల్గొన్నారు

## గణేశుడికి ప్రత్యేక పూజలు

మిర్యాలగూడ. ఆగస్టు 31 ప్రభాతవార్త



పట్టణం లోని బంగారుగడ్డ కాలనీలో శ్రీ లక్ష్మి గణేష్ యూత్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్లు అలగడప గిరిధర్, కుర్ర చైతన్యలు హాజరై గణేశుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు లోకేష్, కార్తీక్, యాదమ్మ, బన్నీ, నిక్కీ తదితరులు పాల్గొన్నారు.

## స్థానికలకు సిద్దంగా ఉండాలి

మాడుగులపల్లి, ఆగస్టు 31ప్రభాత వార్త

స్థానిక ఎన్నికలకు సిద్దంగా ఉండాలని, పూసలపాడుగ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఏపూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రానున్న స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ జెండా ఎగరాలని అందుకు అందరి సహకారం తో, సమిష్టికృషి తో పనిచేయాలని ఎన్నికలు ఎప్పుడు వచ్చిన సిద్దంగా ఉండాలని సూచించారు. వారి వెంట కాంగ్రెస్ నాయకులు ద్రైద కృష్ణ తదితరులున్నారు.

# ఘనంగా గణపతిస్వామి నవరాత్రుల ఉత్సవములు



మేళ్లచెరువు ఆగష్ట్ 31 ప్రభాతవార్త

స్థానిక శ్రీవాసవి భవన్‌లో ఆదివారం శ్రీగణపతిస్వామివారి 5వరోజు నవరాత్రుల ఉత్సవ కార్యక్రమాలు అత్యంత ఘనంగా జరిగాయి. కొప్పురావూరి రవిసౌమ్య, విడాల వెంకటేశ్వర్లు పద్మావతి పీటలపై ఆశీనులుకాగా గణపతిస్వామివారి, శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి, శ్రీసూర్యదేవుని అష్టోత్తర శతనామార్చనలు, పంచామృతాభిషేకములు, మంగళ హారతులు, పలు పూజాకార్యక్రమాలను వేద పండితులు సుదర్శనం ప్రసాదాచార్యులు శాస్త్రోక్తంగా జరిపించారు. మండలంలోని అన్ని దేవాలయాలలో, అన్ని గ్రామాలలో, కాలనీలలో గణపతిస్వామివారి నవరాత్రుల ఉత్సవాల 5వరోజు పూజా కార్యక్రమా లు, దైవనామ స్మరణ భజనలు, కీర్తనలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. 5వ రోజు సందర్భంగా భజన కోలాటములతో, ఊరేగి ంపులతో స్థానిక రామమందిరం వద్ద ఏర్పాటు చేసిన గణపతిస్వామివారిని కన్నుల పండువగా నిమజ్జనం కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని అ న్ని గ్రామాలలో 5వరోజు నవరాత్రుల ఉత్సవములు ఉత్సాహభరితంగా, భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమాలలో కొంకపాక రాధాకృష్ణమూర్తి శర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనంజయశర్మ, వెూవాన కృష్ణమాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, బట్టర్ శేషు, స్వర్ణ యాజివెంకటనారాయణ, వామదేవ శివాచార్య, మారేపల్లి పవన్‌కుమారాచార్యులు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# పేద కుటుంబానికి బియ్యం అందజేత



హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్ట్ 31 ప్రభాతవార్త

తల్లి దండ్రులు కోల్పోయిన 24వ వార్డుకు చెందిన పేద అనాధ కుటుంబానికి హుజూర్‌నగర్ పట్టణ కాంగ్రెస్, గౌడ సంఘ నాయకుడు తండు సాయిరాం గౌడ్ రూ.3 వేల విలువ చేసే 50 కేజీల బియ్యంను కుటుంబసభ్యులైన దివ్య, దుర్గాభవానిలకు ఆదివారం అందించారు. సాయి రాంగౌడ్ మాట్లాడుతూ బాధిత కుటుంబసభ్యులకు చెందిన తల్లి, తండ్రి మరణించి ఏ ఆసరాలేక ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకొని తనవంతుగా చిరు సహాయంగా బియ్యంను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పందిపోటు గోపయ్య, చల్లా రమేష్, పందిపోటు రవి, చింతల వెంకయ్య, పందిపోటు లక్ష్మణ్, చల్లా శివ, రవిశంకర్, చింతల కిరణ్, గురవయ్య, చిన రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు సభ్యత్వ నమోదు ప్రారంభం



హుజూర్ నగర్ టౌన్, ఆగస్టు 31, ప్రభాతవార్త :

సూర్యాపేట జిల్లా మున్నూరు కాపు సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆదివారం పట్టణంలోని టౌన్ హాల్లో మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు పుట్టా కిషోర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆవులపాటి రామారావు లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసిన కులగణలో మున్నూరు కాపు జనాభా తక్కువ చేసి చూపించారని ఆరోపించారు. రాష్ట్రంలో 25 లక్షల పైగా మున్నూరు కాపు జనాభా ఉందని తెలిపారు. జనాభా ప్రాతిపదికన చట్టసభ ల్లో, స్థానిక ఎన్నికల్లో అవకాశాలు కల్పించాలని రాజకీయ పార్టీల ను డిమాండ్ చేశారు. మున్నూ రు కాపు సంఘం కార్పొరేషన్ కు నిధులు విధులు కల్పించాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథ కాల్లో మున్నూరు కాపులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. జిల్లాలో సభ్యత్వ నమోదును 15 రోజుల్లో పూర్తి చేసి జిల్లా కేంద్రం లో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. మున్నూ రు కాపులు రాజకీయాలకతీతం గా సభ్యత్వాలు పొంది సహకరిం చాలని కోరారు. ఈ కార్యక్రమం లో మున్నూరు కాపు సంఘం నియోజకవర్గ కో ఆర్డినేటర్ పాలేటి రామారావు, జిల్లా ప్రచార కార్యదర్శి కొట్టు బాబు, జిల్లా నాయకులు గోపిశెట్టి తిరుపతి వెంకయ్య, బాల వెంకటేశ్వ ర్లు, కోలా శ్రీను, కే వీరయ్య, చిలకల వీరస్వామి, తదితర నాయ కులు పాల్గొన్నారు

# గ్రామాలలోని సమస్యలను వెంటనే పరిష్కరించాలి



హుజూర్ నగర్ రూరల్, ఆగస్ట్ 31,ప్రభాతవార్త..

గ్రామాలలోని సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం ,మండల కార్యదర్శి పోసనబోయిన .హుస్సేన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .ఆదివారం మండల పరిధిలోని గోపాలపురం గ్రామంలో ప్రజా సమస్యలపై సిపిఎం ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో సర్వే నిర్వహించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటున్నామన్నారు. సిసి రోడ్లు, వార్డులలో డ్రైనేజీ లేక రోడ్లపైనే నీళ్లు ఆగి దోమలు విపరీతంగా ఉన్నాయని అన్నారు. గ్రామాలలో వీధిలైట్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ,డ్రైనేజీల పుడిక తీసి నెల రోజులు అవుతున్న ఇంతవరకు చెత్త కుప్పలు ఎత్తలేదనన్నారు. గ్రామంలో కుక్కలు విపరీతంగా ఉండి పిల్లలను ,పెద్దలను కరుస్తున్నాయని గ్రామ ప్రజలు వాపోతున్నారన్నారు. అధికారులు స్పందించి గ్రామాలలో మౌలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని, పరిష్కరించకుంటే పెద్ద ఎత్తున గ్రామ ప్రజలను సమీకరించి ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శి సిద్దిల వెంకటయ్య, మండల కమిటీ సభ్యులు చందాల బిక్షం, శ్రీకూరు తిరపయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




# గణపతి నవరాత్రి ఉత్సవాలలో సామూహిక కుంకుమార్చనలు.



. నేరేడుచర్ల ఆగష్ట్ 31 ప్రభాతవార్త

నేరేడుచర్ల లోని ఎస్ఆర్ కె రెసిడెన్సి లో గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదివారం మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు, వేద పండితులు ఇరువంటి శ్రీపాద శర్మ, సంతోష్ శర్మ లు శాస్త్రోక్తంగా సాంప్రదాయ రీతిలో మహిళలచే కుంకుమ పూజ చేయించారు. అమ్మవారికి కుంకుమను సమర్పించడం ద్వారా ఆమె ప్రసన్నరాలవుతుందని కోరిన వరాలను ప్రసాదిస్తుందని, శుభం, సౌభాగ్యం సిద్ధిస్తుందని భక్తులు అత్యంత విశ్వాసంతో అధిక సంఖ్యలో మహిళలు కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎస్ ఆర్ కె రెసిడెన్సి అధ్యక్షులు బోనగిరి అంజయ్య, ఉత్సవ కమిటీ చైర్మన్ చిత్తనూరి రామకృష్ణ లు భక్తులకు కావలసిన ఏర్పాట్లను పర్యవేక్షి ంచారు.

# భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కార్యవర్గం

నేరేడుచర్ల ఆగస్టు 31 ప్రభాతవార్త

నేరేడుచర్ల భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు అను బంధం) నూతన కార్య వర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా యారవ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా షేక్ సత్తార్, కోశాధికారిగా గుంజా రవీందర్, గౌరవ అధ్యక్షులుగా పారేపల్లి శేఖర్ రావు, ముఖ్య సలహాదారులుగా షేక్ చిన్న ఖాజా వలి, నకిరేకంటి కోటేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా షేక్ షరీఫ్, తుడుం అజయ్ కుమార్, సహాయ కార్యదర్శులుగా షేక్ సైదా, పఠాన్ కరీముల్లా, గుంజ బిక్షం, సహాయ కోశాధికారిగా నీలా రామ్మూర్తి, ఆర్గనైజర్ గా బొమ్మ మట్టయ్య, సహాయ ఆర్గనైజర్ గా చింతల ఈశ్వరయ్య, కమిటీ సభ్యులుగా పటాన్ నాగుల్ మీరా, ఇంజమూరి వెంకన్న, సట్టు నాగరాజు, షేక్ రహీమ్ తుల్లా, షేక్ జానీ, మక్కల నాగమ్మ, జంపాల శ్రీనివాస్, నన్నేపంగ నరేష్, వేముల శివ, కుర్రి శ్రీను లు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు యారవ శ్రీనివాస్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానన్నారు. కార్యక్రమం లో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కొదమగుండ్ల నగేష్, భవన మరియు ఇతర నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

# బిసిలకు 42శాతం రిజర్వేషన్ తీర్మానం చారిత్రాత్మక నిర్ణయం

హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్ట్ 31 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం బిసిలకు 42 శాతం రిజర్వేషన్‌ను కల్పించే బిల్లును అసెంబ్లీలో ఆమోదించడం చారిత్రాత్మక నిర్ణయమని విన్నపం ఒక పోరాటం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు చీకూరి లీలావతి అన్నారు. ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో బిసి సంఘం ప్రధాన కార్యదర్శి నందగోపాల్ ఆధ్వర్య ంలో నిర్వహించిన బిసిల యుద్ధభేరి సమావేశంలో జాతీయ బిసి సంఘం అధ్యక్షులు, ఎంఎల్‌సి ఆర్.కృష్ణయ్య, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, మాజీ స్పీకర్ మధుసూదనాచారి, సిపిఐ జాతీయ నాయకులు నారాయణలు పాల్గొనగా ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ తెలంగాణలోని రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడానికి ప్రయత్నించడం దానికి సహకరిస్తున్న హుజూర్‌నగర్ ప్రాంత శాసనసభ్యులు, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి ఆమె ధన్యవాదాలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో 42శాతం బిసిల రిజర్వేషన్ దేశవ్యాప్తంగా అమలు చేసేలా చట్టం చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

# గణేష్ నవరాత్రి ఉత్సవాల అన్నదానం

హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్ట్ 31 ప్రభాతవార్త

గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పట్టణంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాల పూజా కార్యక్రమాలు పలుచోట్ల ఆదివారం నిర్వహించారు. పట్ట ణంలోని 3వ వార్డులో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే పట్టణంలోని 10వ వార్డులో గణేష్ ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక చవితి ఉత్సవాలు ముగింపు సందర్భంగా మహిళ బృందం ఆధ్వర్యంలో కోలాట ప్ర దర్శన నిర్వహించి జై జై గణేషా నినాదాలతో ర్యాలీ నిర్వహించి అనంతరం వినాయక నిమజ్జనం కోసం మట్టపల్లి కృష్ణానదికి గణనాధుని తరలించారు.

ఈ కార్యక్రమంలో చిట్యాల అమర్‌నాధరెడ్డి, దూళిపాల శ్రీనివాస్, రాంరెడ్డి, పురుషోత్తంరెడ్డి, మాజీ కౌన్సిలర్ గుండా ఫణికుమారి, రామనర్సమ్మ, వీరారెడ్డి, శ్రీనివాసాచారి తదితరులు పాల్గొన్నారు. అలాగే 17వ వార్డులోని నిమ్మతోట ప్రాంతంలో మహిళ భక్తులు నవరాత్రి ఉత్సవాల ప్రత్యేక పూజలు నిర్వహించి స్థానికులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వినాయక విగ్రహాన్ని నిమజ్జన నిమిత్తం మట్టపల్లి వద్ద కృష్ణానదికి తరలించారు. ఈ కార్య క్రమంలో



సుధారాణి, అరుణజ్యోతి, చేపూరి పద్మ, చామర్తి అనిత, అన్నపూర్ణ, కోటమ్మ, విజయలక్ష్మి, వెంకటజ్యోతి, చిన్నం శ్రీనివాసరావు, చేపూరి నర్సింహాచారి తదితరులు పాల్గొన్నారు.

## గజ్వేల్ మెగా హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**రాజాపేట, ఆగస్టు 31 ప్రభాతవా**

రాజాపేట మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో ఆదివారం గజ్వేల్ మెగా హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం మందుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాజాపేట మండల కేంద్రంతోపాటు పరిసర గ్రామాల ప్రజలు ఈ వైద్య శిబిరాన్ని



సద్వినియోగం చేసుకున్నారు. జనరల్, కంటి పరీక్షలతో పాటు బి.పి, షుగర్, ఫిజీషియన్ కన్సల్టేషన్ పరీక్షలను ఉచితంగా నిర్వహించి ప్రజలకు అవసరమైన సలహాలు సూచనలు ఇచ్చి ఉచితంగా మందుల పంపిణీ చేశారు. అవసరమైన వారికి కంటి అద్దాలను అందించారు. ఈ సందర్భంగా ఆప్తమాలిస్ట్ గైనకాలజిస్ట్ అశ్విన్ కుమార్ స్రవంతి లో వైద్య సేవలు అందించగా హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు. సుమారు 200 మందికి పైగా వైద్య పరీక్షలు చేసుకోగా, కార్యక్రమం చేపట్టిన సందర్భంగా తాజా మాజీ సర్పంచ్ ఆడెపు ఈశ్వరమ్మ శ్రీశైలం, ఎంపీటీసీ దావేపల్లి రాజు, రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, రేగు సిద్దులు, పట్టణ శాఖ అధ్యక్షులు ఐరెని నవీన్ కుమార్, ఎర్రగోకుల జస్వంత్, నమిల శ్రీహరి తదితరులు ఆసుపత్రి నిర్వాహకులను అభినందించారు.

## శ్రీ స్వామివారికి గరిక పూజ, చిత్రాన్న మహా నైవేద్య సమర్పణ.....

### భక్తులకు అన్నదాన సమర్పణ....

**రాజాపేట, ఆగస్టు 31 ప్రభాతవా**

రాజపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ఆదివారం వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా విఘ్నేశ్వర స్వామి వారికి అత్యంత భక్తిశ్రద్ధలతో గరిక పూజ, చిత్రాన్న మహా నైవేద్య సమర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మొదటగా గణనాథునికి నంగునూరు



సత్యనారాయణ జగదాంబ, ఇమ్మడి శ్రీనివాసులు రమ పుణ్య దంపతులు పూజల్లో పాల్గొన్నారు. మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొనగా గరిక పూజతో భక్తులు స్వామివారిని కొలిచారు. అనంతరం చిత్రాన్న మహా నైవేద్య సమర్పణ కార్యక్రమంలో భక్తజనులు పాల్గొన్నారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ మంత్రోచ్చారణలు చేస్తుండగా పూజా కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది. అనంతరం తీర్థ ప్రసాద వితరణ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దాతలు బెజుగం నాగభూషణం లిఖిత దంపతులు వారి కుటుంబ సభ్యులు చిత్రాన్నం అన్నదాన కార్యక్రమానికి వ్యవహరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆలయ శాశ్వత గౌరవాధ్యక్షులు నంగునూరు చంద్రశేఖర్ ట్రస్ట్ అభివృద్ధి సేవా కమిటీ సభ్యులు ఈ సందర్భంగా నాగభూషణం లిఖిత దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. రాత్రి శ్రీ స్వామివారిని కొలుస్తూ భజన కార్యక్రమం జరిగింది.



## రాష్ట్రస్థాయి భజన పోటీలలో బేగంపేట "హరే రామ హరే కృష్ణ భక్త బృందం

**బృందంరాజాపేట, ఆగస్టు 31 ప్రభాతవా**

భజన భారతి తెలంగాణ – భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి భజన పోటీలు ఘనంగా నిర్వహించగా బేగంపేట "హరే రామ హరే కృష్ణ భక్త బృందం సభ్యులు పాల్గొన్నారు. భజన భారతి తెలంగాణ, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సంయుక్తంగా




దిల్సుఖ్‌నగర్‌లోని పుల్లారెడ్డి మెమోరియల్ స్కూల్ గ్రౌండ్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి భజన ఉత్సవాలు, భజన పోటీలలో బేగంపేటకు చెందిన "హరే రామ హరే కృష్ణ భక్త బృందం" ప్రత్యేక భజనలు చేసినట్లు తెలిపారు. ఈ వేదికపై భోగ వసంత, చెడిదీపు శ్రావణి, పెంట లక్ష్మి తమ భక్తిరసభరితమైన భజనలను ఆలపించారు. కోరస్‌గా నిర్మల, అంబాబాయి, అంజమ్మ, చంద్రకళ, కవిత, సంధ్య, విజయ, భాగ్య, భాగ్యలక్ష్మి, రాజేశ్వరి పాల్గొని భజనలకు మరింత అందాన్ని చేకూర్చారు. గ్రామస్థాయి నుంచి మండల స్థాయి, జిల్లా స్థాయి దాటుకుని రాష్ట్ర స్థాయి వరకు పోటీలలో అర్హత సాధించి, భక్తి సమర్పణతో ఈ వేదికపై తమ ప్రతిభను చాటినందుకు బృంద సభ్యులను "హరే రామ హరే కృష్ణ భక్త బృందం" అధ్యక్షులు శ్రీ చెడిదీపు సత్యనారాయణ గారు, గుండు విఠల్, మాజీ ఎంపీ టీ సి భోగ హరినాథ్, భోగ ఋషి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమం భక్తి సాంప్రదాయాలను, తెలుగు భజన సాంస్కృతిక వైభవాన్ని ప్రోత్సహిస్తూ, పాల్గొన్న బృందాల ప్రతిభను వెలికితీసే వేదికగా నిలిచినట్లు కొనియాడారు.

## మహా ధర్నాను విజయవంతం చేయాలి

**తుర్కపల్లి, ఆగస్టు 31 ప్రభాతవా**

నేడు హైదరాబాదులో పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహా ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తుర్కపల్లి మండల శాఖ అధ్యక్షుడు బాశెట్టి విష్ణు అన్నారు. ఆదివారం



తుర్కపల్లి మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ నేడు హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద నిర్వహిస్తున్న పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా నిర్వహిస్తున్న మహా ధర్నాకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో తరలి రావాలని కోరారు. 2004 జనవరి 1 ఆనాటి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీములో భాగంగా ఆనాటి రాష్ట్ర ప్రభుత్వం 2004 సెప్టెంబర్ 1న మన ఉమ్మడి రాష్ట్రంలో కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ అమలు చేయడం వల్ల 2004 సంవత్సరం సెప్టెంబర్ మాసం తర్వాత నియామకమైన ఉద్యోగ ఉపాధ్యాయులు అందరి నోట్లో మట్టి కొట్టినట్లు అయిందని అన్నారు. పాత పెన్షన్ పద్ధతిని అమలు చేయాలని అన్నారు. బలవంతంగా సిపిఎస్ అమలు చేయబడ్డ సెప్టెంబర్ ఒకటవ తేదీను పెన్షన్ విద్రోహ దినం గా పాటిస్తూ బ్లాక్ డ్రెస్ ధరించి రావాలని కోరారు

## మహిళలను ముందస్తు అరెస్టు చేయడం అప్రాజస్వామికం...

**యాదగిరిగుట్ట ఆగస్టు 31 ప్రభాతవా**

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీత మేరకు ఓట్ చర్ గద్దె చోర్ కార్యక్రమానికి వెళ్లకుండా యాదగిరిగుట్ట మండలంలోని మహిళా నాయకురాలు గుండ్లపల్లి వాణీభరత్ గౌడ్, పట్టణ మహిళా అధ్యక్షురాలు గుండు జ్యోతి, లను హౌస్ అరెస్ట్ చేసిన యాదగిరిగుట్ట పోలీసులు, ఈ సందర్భంగా వాణి భారత్ గౌడ్ మాట్లాడుతూ గాంధీభవన్లో జరిగే నిరసన కార్యక్రమానికి బయలుదేరక ముందే ఉదయం 5 గంటలకు ఇంటికి వచ్చి మహిళలు అని చూడకుండా పోలీసులు ముందస్తు అరెస్టు చేయడం అప్రజాస్వామికమని మహిళలు మండిపడ్డారు. బీహార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా రాహుల్ గాంధీ దొంగ ఓట్లు తయారు చేశారని ఆరోపిస్తే, బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం దానిని వక్రీకరించి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. భారత రాజ్యాంగంలో నిరసన తెలిపే హక్కు మహిళలకు లేదా అని మహిళా మణులు ప్రశ్నించారు. అరెస్ట్ అయిన వారిలో మహిళా అధ్యక్షురాలు గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్ మహిళా పట్టణ అధ్యక్షురాలు గుండు జ్యోతి, లను అదేవిధంగా బీజేపీ అధ్యక్షురాలు బొమ్మగాని రాజమణి,

బొద్దు సుజాత రమేష్,లు తదితరులు ఉన్నారు...







## వినాయక మండపం వద్ద అన్నప్రసాద వితరన

**తుర్కపల్లి, ఆగస్టు 31 ప్రభాతవా**

తుర్కపల్లి మండలం వెంకటాపూర్ గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో వినాయకుని నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా



వినాయకుని మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు కల్లూరి ప్రభాకర్ రెడ్డి, వేముల ప్రమీల లక్ష్మీ నరసయ్య, నీటి సంఘం చైర్మన్ ఎర్ర పావయ్య ,పాల సంఘం చైర్మన్ కొడపాక బిక్షపతి, నారా నరసింహ గౌడ్, సిహెచ్ శ్యామ్ రెడ్డి, పల్లెపాటి కరుణాకర్ ,పల్లెపాటి అనిల్, పల్లెపాటి వంశీ ,కల్లూరి శ్రీనాథ్ రెడ్డి జంగ విజయ్, అన్నం పట్ల కరుణాకర్, పల్లెపాటి యాదగిరి, రేణు కుమార్, కొడపాక బాలయ్య,ఎర్ర ప్రకాష్ ,పల్లెపాటి పోచయ్య, పల్లెపాటి గణేష్, వేముల లక్ష్మయ్య, అన్నంపట్ల బాలయ్య, గ్రామ యువకులు పాల్గొన్నారు

## వినాయకుని మండపం వద్ద అన్నదాన కార్యక్రమం

**తుర్కపల్లి, ఆగస్టు 31 ప్రభాతవా**

తుర్కపల్లి మండలం గంధ మల్ల గ్రామంలోని శ్రీ కృష్ణ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుని వద్ద నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని జూపల్లి నవీన్ కుమార్ ,కిరణ్ గౌడ్ ల సహకారంతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జింకల ఎల్లేష్ యాదవ్, సావ శ్రీశైలం, కలకుంట్ల శేఖర్, సిరిగిరి వెంకటేశం ,శావ కనకయ్య, సాగర్ల శ్రీకాంత్ ,జూపల్లి నరసింహులు, శావ నరసింహులు, మాడిశెట్టి శ్రీను, గ్రామస్తులు పాల్గొన్నారు



## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్



*హాలియా, ప్రభాత వార్త, ఆగస్టు 31:*
హాలియా పట్టణం మన్న శ్రీకాంత్ పుష్ప కుమారుడు ధ్రువకార్తికేయ మొదటి జన్మదిన వేడుకలో నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ పాల్గొని ఆశీర్వదించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, పట్టణం అధ్యక్షులు వడ్డే సతీష్ రెడ్డి, మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ నల్గొండ సుధాకర్, మాజీ మార్కెట్ డైరెక్టర్లు సురభి రాంబాబు, పొదిల్ల శ్రీనివాస్, 12 వ వార్డ్ ఇంచార్జి మాతంగి కాశయ్య, పట్టణం యూత్ అధ్యక్షులు పగిడోజు సైదా చారి తదితరులు పాల్గొన్నారు.

## జలంధర్ రెడ్డిని పరామర్శించిన మండల పార్టీ అధ్యక్షుడు

*నార్కట్ పల్లి ప్రభాతవార్త ఆగస్టు 31*
కొండపాక గూడెం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మామిడి జలంధర్ రెడ్డి కాలు శస్త్ర చికిత్స చేయించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. విషయం తెలుసుకున్నాగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు బత్తుల ఊషయ్య ఆదివారం ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు జిడిమడ్ల చలపతి రెడ్డి, మాజీ అధ్యక్షులు మామిడి సుధాకర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ సామ అంజిరెడ్డి, మాదుగుల నాగేశ్వరరావు, జిల్లా యూత్ కాంగ్రెస్ సెక్రటరీ తిరుగుడు రవి యాదవ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక మండపాలలో ప్రత్యేక పూజలు

*నార్కట్పల్లి ప్రభాతవార్త ఆగస్టు 31*



మండలంలోని కొండపాక గూడెం గ్రామంలో కొలువుతీరిన వివిధ వినాయక మండపాలలో కొలువై ఉన్న గణనాధులకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య మాజీ సర్పంచ్ కొమ్మనబోయిన మల్లేష్ యాదవ్ తో కలిసి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలకు గణేష్ నవరాత్రి ఉత్సవాల శుభాకాంక్షలు తెలిపి ఐకమత్యంగా, శాంతియుతంగా ఉత్సవాలు జరుపుకోవాలని కోరారు. అనంతరం గత ఐదు రోజులుగా పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్న గ్రామ పూజారిని ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమాలలో గ్రామ శాఖ అధ్యక్షుడు జిడిమెట్ల చలపతి రెడ్డి, మామిడి సుధాకర్ రెడ్డి, ఐరుగుడు యాదయ్య, దాసరి శివరాజు, దాసరి శివ, మాదుగుల నాగేశ్వరరావు, మేక రమేష్ రెడ్డి, మేక నర్సి రెడ్డి, తిరుగుడు నగేష్, తిరుగుడు రవి, కొమ్మనబోయిన శంకర్, స్థానిక నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సైకిల్ తో ఆరోగ్య" ఏ వి వి విద్యార్థుల సైకిల్ ర్యాలీ

*ప్రభాతవార్త విద్యా విభాగం హనుమకొండ ఆగస్టు 31:*
స్థానిక ఏవివి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కొడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని ఆరోగ్యవంతమైన దేశం కోసం ఆరోగ్యవంతమైన యువత" అనే అంశంతో కళాశాల నుండి పోచమ్మ మైదాన్ , ఎంజిఎం సర్కిల్ వరకు సైకిల్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి శ్రీనివాసరావు మాట్లాడుతూ భారత ప్రభుత్వ యువజన శాఖ ఆదేశాల మేరకు ఆరోగ్యవంత మైన భారతదేశం కోసం ఆరోగ్యవంతమైన యువత నినాదంతో సైకిల్ ర్యాలీ నిర్వహించబడింది

## వినాయక మండపం వద్ద భక్తులకు అన్నదానం

*నార్కెట్పల్లి ప్రభాతవార్త ఆగస్టు 31*



గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నెలకొల్పిన వినాయక మండపాల వద్ద ప్రతిరోజు అత్యంత భక్తి శ్రద్ధలతో పూజా కార్యక్రమాలు, భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. మండలంలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద ఆదివారం ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. కార్యక్రమాలలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, సీనియర్ నాయకులు వడ్డే భూపాల్ రెడ్డి, ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో కిట్టు, కృష్ణారెడ్డి, శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించినప్పుడే దేశం అభివృద్ధి స్సాధ్యం

*ప్రభాతవార్త విద్యా విభాగం హనుమకొండ ఆగస్టు 30 :*
స్థానిక గీతాంజలి మహిళా డిగ్రీ కళాశాల, భీమారం ఎం టి ఆర్ గార్డెన్స్ లో నిర్వహించిన ఉమెన్ ఎంపవర్మెంట్ కార్య క్రమానికి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ముఖ్యఅతిథిగా హాజరం పు,మాట్లాడుతూ, మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించి నప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని విద్యార్థులు అనుకున్న లక్ష్యాన్ని సాధించా లంటే దృఢమైన సంకల్పం, అంకితభావంతో కష్టపడి పనిచేయాలన్నారు. ఆడపిల్లలు తలుచుకుంటే సాధించలేనిది ఏమీ లేదన్నారు. మహిళలు ఎవరిపైనా ఆధారపడకుండా ఉండాలంటే స్వయం సమృద్ధి సాధించాలన్నారు. దీనికోసం విద్య, నైపుణ్య శిక్షణ, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అప్పుడే మహిళలు ఆర్థిక స్వాతంత్రం పొందడంతో పాటు, సామాజికంగా, ఆర్థికంగా ఎదుగుతారని తెలిపారు. మహిళలందరూ కూడా అన్ని రంగాల్లో ముందుండి.. ధైర్యంగా ఏ సమస్య వచ్చినా ముందుకు నిలబడి పోరాడే తత్వం అలవర్చుకోవాలని, వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు, ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలలో సిపిఎం ఒంటరిగా పోటీ

*ఐనవోలు,ప్రభాతవార్త ఆగస్టు 31*
స్థానిక సంస్థల ఎన్ని కలలో సిపిఎం పార్టీ ఒంటరిగా పోటీ చేస్తుందని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి జి. ప్రభాకర్ రె డ్డి అన్నారు. ఆదివారం మండ లంలోని వెంకటపురం గ్రామం లో నారాయణ రెడ్డి అధ్యక్ష తన సిపిఎం పార్టీ విస్తృత స్థా యి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతి థిగా సిపిఎం జిల్లా కార్యదర్శి జి.ప్రభాకర్ రెడ్డి హాజరై మాట్లా డుతూ సిపిఎం పార్టీ జిల్లా వ్యా ప్తంగా బిజెపికి వ్యతిరేకంగా వా మ పక్షాలు లౌకిక శక్తులతో కలి సి పోటీ చేస్తుందని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా సమస్యల పరిష్కారానికి మతోన్మాద వ్య తిరేక విధానాలకు వ్యతిరేకం గా ప్రజా పోరాటాలను ఉధృ తం చేస్తామన్నారు. రాష్ట్రం లోనే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు లేకుంటే ప్రజలను సమీకరించి పోరా టాలు నిర్వహిస్తామని హెచ్చ రించారు. పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొట్ల చక్రపాణి, కాడబోయిన లింగయ్యలు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు అర్హులైన లబ్ధిదారులకు ఇవ్వా లని అన్నారు. రైతులకు యూరి యా అందించడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. మండలంలో ప్రభుత్వ భూములు చెరువు నాళాలు ఆక్రమణకు గురి అయ్యి ప్లాటు చేస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదని వారు మండిపడ్డారు. వెంటనే ఆక్రమణకు గురి అయి న ప్రభుత్వ భూములను వెలికి తీయాలని లేదంటే ఆ భూము లను ఇల్లు లేని పేదలను సమీ కరించి గుడిసెలు వేసి పంచు తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మడిగ నాగ రాజు, దీకొండ ఉప్పలయ్య, రామ్కుమార్, మహేందర్, గుంశావాలి, కవిత, గోపాల్, బూర సు ధాకర్, జక్కుల నరసయ్య, మైరాం లెంకల పెళ్లి నరసయ్య, బొమ్మ కంటి యాకయ్య, మన మ్మ, పోచమ్మ సరోజన, కుమా రస్వామి తదితరులు పాల్గొ న్నారు.




## పదవీ విరమణ సహజం

*మోతె, ఆగస్టు 31 ప్రభాతవార్త.*



.ఉద్యోగులకు పదవీ విరమణ సహజమని మండల విద్యాధికారి కే. గోపాల్‌రావు అన్నారు. మండలంలోని బోడబండ్లగూడెం ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహించిన ఉపేందర్‌రావు సోమవారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని స్వస్తిక్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా వీడ్కోలు సభ నిర్వహించారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న ఎంఈఓ గోపాల్‌రావు మాట్లాడుతూ, ఉపేందర్‌రావు విద్యారంగంలో క్రమశిక్షణ, నిబద్ధతతో సేవలందించారని కొనియాడారు. పదవీ విరమణ అనంతరం కూడా సమాజ సేవలో కొనసాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు శోభ బాయ్, రామ నరసయ్య, ఉట్కూరు వెంకట్ రెడ్డి, ఎల్. ప్రవీణ్ కుమార్, కిరణ్ కుమార్ , మజీద్, రామ్ రెడ్డి వెంకటేశ్వర రెడ్డి ,కృష్ణారెడ్డి, బంధుమిత్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానం.. మహాదానం

*మోతె..ఆగస్టు 31 ప్రభాతవార్త.*



.అన్నదానం మహాదానము అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలం లో రాఘవాపురం క్రాస్ రోడ్డు గ్రామంలో నిర్వహించాన అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షి ంచారు. అన్నదాన దాతలు ఆర్ఎంపీ డాక్టర్ చాంద్ పాషా, విఘ్నేశ్వర ఫెర్టిలైజర్ యజమాని మద్ది మధుసూదన్ రెడ్డి లను అభినందించారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అన్న ప్రాసదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కోలా లింగయ్య, కారింగుల లింగమూర్తి, కోలా నర్సయ్య, కారింగుల జనయ్య, కోలా అక్షయ్, కోలా ఉపేందర్, శ్రీకాంత్, పజ్జూరి మధు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా గణేష్ ఉత్సవాలు

*మాడుగులపల్లి,ఆగస్టు 31 ప్రభాత వార్త*
గణేష్ చతుర్థి ఉత్సవాలలో భాగంగా చెరువుపల్లి గ్రామంలో నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ ఉత్సవాలలో భాగంగా, ఆదివారం చేపట్టిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని బీజేపీ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డిముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ హితమైన మట్టి విగ్రహాలను ఏర్పాటుచేసి పూజించడం పట్ల కమిటీ సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు వెంకట్ రెడ్డి, మండల అధ్యక్షులు జాన్ రెడ్డి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## యూరియ కొరతను అరికట్టి రైతంగాన్ని ఆదుకోవాలి

*జాజిరెడ్డిగూడెం ఆగ ష్టు 31: ప్ర భాత వార్త*

అర్వపల్లిలో జరిగిన సి పి యమ్ మండల కమిటీ సమావేశంలో జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి మాట్లాడుతూ తక్షణమే ఎస్సారెస్పి నీటిని వదిలి చెరువు కుంటలు నింపి 2లక్షల ఎకరాలకు సాగుకు నీరందించి రైతంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అదే విధంగా పెద్ద చెరువులను రిజర్వాయర్ చేసి నీటిని నిల్వ చేయాలన్నారు. వ్యవసాయ సీజన్ ప్రారంభం అయి రెండు నెలలువుతున్న సరైన ప్రణాళిక లేక ఎ ప్రాంతంలో ఏయే రకాల పంటలు వేయాలో అవగాహన కల్పించి ఎరులువు సకాలంలో అందించడంలో సి. యమ్. రేవంత్ రెడ్డి పూర్తిగా విఫలం అయ్యారని విమర్శించారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ తర్వగా అమలు చేసి అర్హులైన వారికీ ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా పథకాలు అందించాలని డిమాండ్ చేశారు. ఎస్సారెస్పి ద్వారా నీరు రాకపోవడంతో నాటు పెట్టడం కోసం నీరు లేక తీవ్రమైన ఇబ్బందులుఎదుర్కొంటున్నందున ప్రభుత్వం తుంగతుర్తి, సూర్యపేట,కోదాడ ప్రాంతాలకి ఎస్సారెస్పి కాలువల ద్వారా నీరు అందించి రైతులను ఆదుకోవాలని అన్నారు. ఎరువుల కొరతను దృష్టిలో పెట్టుకొని వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టిస్తూ రైతులను నిలువునా దోచుకుంటున్నారని అన్నారు. ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తున్న



వారిపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రైతాంగానికి కావలసిన ఎరువులను అందుబాటులో ఉంచడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని విమర్శించారు. ప్రభుత్వం తక్షణమే నకిలీ పురుగుల మందులులేకుండా చూడాలన్నారు. బ్యాంకులు రుణాలు ఇవ్వకపోవడంతో రైతాంగం ప్రతి సంవత్సరం వడ్డీ వ్యాపారస్తుల దగ్గర డబ్బులు తెచ్చుకొని వ్యవసాయానికి పెట్టుబడి పెడితే సక్రమంగా పంట పండగ పోవడంతో ఆత్మహత్యలకు రైతాంగం పాల్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు పులుసు సత్యం మండల కార్యదర్శి వజ్జ శ్రీనివాస్, మండల కమిటీ సభ్యులు సిగ వెంకన్న,సంపత్ వెంకన్న,ఎల్లావుల అవిలయ్య, వజ్జాసైదయ్య,మద్ది రాజయ్య, నిమ్మనకోటి అబ్బులు, జమడగుంట్ల కృష్ణయ్య,అరికే నరేందర్,కొప్పోజు సరోజ తదితరులు పాల్గొన్నారు

## స్థానిక సంస్థల రిజర్వేషన్లలో 50 శాతం సీలింగ్ ఎత్తివేతను స్వాగతిస్తున్నాం

*భువనగిరి, ఆగస్టు 31( ప్రభాతవార్త*

ఎన్నికల్లో సామాజిక రిజర్వేషన్లపై విధించిన 50 శాతం సీలింగ్‌ను ఎత్తివేస్తూ తెలంగాణ అసెంబ్లీలో ప్రభుత్వం ఆమోదించిన పంచాయతీ రాజ్ చట్ట సవరణ బిల్లును బీసీ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వరికుప్పల మధు స్వాగతించారు.బీసీలకు న్యాయం జరిగేలా కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లూ భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, బీసీ మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండ సురేఖ, వాకాటి శ్రీహరి, ఆది శ్రీనివాసులకు కృతజ్ఞతలు. తెలిపారు.అలాగే, ఈ చట్టానికి అసెంబ్లీలో మద్దతు తెలిపిన బీఆర్ఎస్, బీజేపీ, సిపిఐ, ఎంఐఎం పార్టీలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.త్వరలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనన్న ఆధ్వర్యంలో గవర్నర్‌ను కలిసి బిల్లుకు ఆమోదం తెలపాలని విజ్ఞప్తి చేస్తామని తెలిపారు.

## గణేష్ మండపాల వద్ద అన్నదాన కార్యక్రమం

*నూతనకల్... ఆగస్ట్ 31 ప్రభాతవార్త.*

. మండల కేంద్రంలోని విగ్నేశ్వర యూత్ తో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో ఏర్పాటుచేసిన గణేష్ విగ్రహాల వద్ద ఆదివారంఅన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయా కమిటీ సభ్యులు మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని అన్నారు ఈ కార్యక్రమంలో ఆయా కమిటీ సభ్యులు రాజకీయ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## గణనాథుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

*తుంగతుర్తి. ఆగస్టు 31. ప్రభాతవార్త.*




గణనాథుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని బీజేవైఎం రాష్ట్ర నాయకులు సంకినేని వరుణ్ రావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని శారద నగర్ లో ఏర్పాటు చేసిన గణేశుడి విగ్రహం వద్ద పూజలు చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ అన్ని దానాల్లో కెల్లా అన్నదానం గొప్పదని, ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని అలవర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎల్లబోయిన బిక్షం, శ్రీను, సైదులు, దశరథ, వెంకటేష్, వెంకన్న, నాగరాజు, రాజు, ఈగ నాగన్న గోపారపు సత్యనారాయణ, భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా గణనాధుని కి ప్రత్యేక పూజా కార్యక్రమం


*తిరుమలగిరి ఆగస్టు 31 ప్రభాతవార్త*

తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా వద్ద మార్కెట్ రోడ్డు సమీపంలో ఏర్పాటు చేసిన వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం వ ఆదివారం సాయంత్రం వ్యాపారులు ప్రజలు గణనాధునికి ప్రత్యేక పూజ లు నిర్వహించారు ఈ సందర్భంగా వ్యాపారులు గణనాథునికి పూజతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘానికి చెందిన మహిళా విభాగం వారు గణనాథుని కి ప్రత్యేక పూజ పాటు కోలాటం సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమాన్ని ప్రజలందరూ తిలకించారు ఈ సంవత్సరం గణనాథుడు తిరుమలగిరి పట్టణ ప్రజలను చల్లగా చూడాలని కోరారు. మహిళలు తమదైన రీతిలో గణనాథుని పాటలతో పూజా కార్యక్రమం తో పాటు కోలాటం నృత్య కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాపాక సోమేష్ గజ్జి ఉపేందర్ గజ్జల శేఖర్ పాలేపు వెంకన్న తీపిరిశెట్టి లక్ష్మణ్, ఎం వెంకట్ రెడ్డి ది డిగం శ్రీధర్, గుండా నవీన్, ఈశ్వరయ్య గబ్బెట సంపత్ వీర ప్రసాద్ హరీష్ తదితరులు పాల్గొన్నారు



## విఘ్నేశ్వరుని ఆశీస్సులు అందరిపై ఉండాలి

*సూర్యాపేట టౌన్, ఆగస్టు 31, ప్రభాతవార్త:*



జిల్లా కేంద్రంలోని సీతారామపురం వై జంక్షన్ వద్ద నెలకొల్పిన వినాయకుని విగ్రహం వద్ద ఆదివారం మారేపల్లి సోమనారాయణ సుజాత అండ్ సన్స్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ నిర్వాహకులు మాట్లాడితే గత 13 సంవత్సరాలుగా గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విఘ్నాలను తొలగించే వినాయకుని ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని ఆకాంక్షి ంచారు. అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని అన్నారు.తొమ్మిది రోజులపాటు స్వామివారికి విశేష పూజలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో రావుల శంకర్, రావుల వెంకటేశ్వర్లు, సంగు జానీ, తోట బిక్షం, సంగు శ్రీను, పగిళ్ల విజయ్, అర్చకులు శ్రీనివాస్ ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## గణనాథుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

*సూర్యాపేట టౌన్, ఆగస్టు 31, ప్రభాతవార్త:*



గణనాథుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని గణేష్ ఉత్సవ కమిటీ గౌరవాధ్యక్షుడు మాజీ కౌన్సిలర్, జిల్లా కాంగ్రెస్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్, అబ్దుల్ రహీం అన్నారు. జిల్లా కేంద్రంలోని ఇందిరమ్మ హాస్పిటల్ వద్ద 29వ వార్షికోత్సవం సందర్భంగా 39 వ వార్డు నందు ఏర్పాటుచేసిన గణేశుడు విగ్రహ వద్ద ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. కుల మతాలకు అతీతంగా గణపతి నవరాత్రి ఉత్సవాలతోపాటు నిమజ్జనంను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని తెలిపారు. గణపతి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షి ంచారు. కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కొక్కు సోమేశ్వర్, మాజీ కౌన్సిలర్ గాజుల రాంభాయమ్మ, నాయకులు ఆయుబుఖాన్, వై ఎల్ ఎన్ గౌడ్, బొల్లెద్దు దశరథ, గడ్డం వెంకన్న, బైరు వెంకన్న గౌడ్, విగ్రహ దాత కొండూరు నగేష్, కళ్యాణి కుమారులు ఆదిత్య రామ్, అభిరామ్, రమేష్ రెడ్డి, గణేష్ నవరాత్రుల ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమంలో పాలుపంచుకున్న ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు

*గుండాల, ఆగస్టు 31 ప్రభాతవార్త*



మండల పరిధిలో అంబాల, అనంతారం ,గుండాల గ్రామాలలో ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వీరసరపు యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామాల్లోని వృద్ధులు, పేదలు, అవసరమున్న కుటుంబ సభ్యులకు భోజనాన్ని పంపిణీ చేస్తూ సర్వజన సేవా భావంతో ముందుకు సాగారు.ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నప్రసాదాన్ని అందించడం వెనుక ఉద్దేశ్యం ప్రజలందరూ ఆరోగ్యవంతంగా, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్ష. సామాజిక సేవలో అన్నదానం అనేది అత్యుత్తమ దానం. ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బండారి వెంకటేష్, దేవనబోయిన ఐలయ్య, జోగు రమేష్, లోడే మధు, చైతన్య, కరణాకర్, ఆవుల చంద్రయ్య, శీను ,బిక్షం, సాయి తేజ, యాదగిరి, కనకయ్య ,లక్షీ ్మనారాయణ తదితరులు నాయకులు పాల్గొని సేవా కార్యక్రమంలో భాగస్వాములయ్యారు.

## గణేష్ నవరాత్రుల వద్ద బుర్రకథ కార్యక్రమం

*తిరుమలగిరి ఆగస్టు 31 ప్రభాతవార్త.*



గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పాతబస్తీ యూత్ అసోసియేషన్ తిరుమలగిరి, ఆధ్వర్యంలో మరుగున పడుతున్న జానపద కళలను వెలికి తీసి ప్రస్తుత సమాజానికి తెలియపర్చాలన్న ఆసక్తి తో గణేష్ నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా గణేష్ మండపాల వద్ద శుక్రవారం నుండి సోమవారం వరకు రాత్రి 8:30 గంటలకు శ్రీ బ్రహ్మం గారి బుర్ర కథ ను మా బస్తీ గణేష్ దగ్గెర చెప్పించడం జరుగుతుంది. పాతబస్తీ యూత్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆ కమిటీ వివాహకులు తిరుమలగిరి పాతబస్తీ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు పులిమామిడి నరేష్, ప్రధాన కార్యదర్శి స్వాతి సోమేశ్వర్, ఉపాధ్యక్షులు కాసాని శ్యామ్, కోశాధికారి ఎంగోజు మహేందర్, సహాయ కార్యదర్శి బొమ్మిడి శివ నాగరాజు, కార్యనిర్వాహక సభ్యులు గూడూరు విజయ్, సిరిగిరి సోమరాజు. నిర్వాహకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై హర్షం

*తిరుమలగిరి ఆగస్టు 31 ప్రభాతవార్త.*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ రిజర్వేషన్లు కాప్ చేస్తూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు స్థానిక సంస్థల్లో అవకాశం దక్కేలా ఆదివారం నాడు అసెంబ్లీలో బిల్లు తీర్మానం పొందినందుకు తిరుమలగిరి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యెల్సొజు చామంతి నరేష్ హర్షం వ్యక్తం చేశారు రాహుల్ గాంధీ బిసి డిక్లరేషన్ లో ఇచ్చిన హామీని ప్రజా ప్రభుత్వం అమలు చేసిందన్నారు. బీసీ బిల్లు ఆమోదానికి కృషి చేసిన ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి కి మంత్రి మండలికి శాసనసభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# మోడీపై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు సమంజసమైనవి కావు

*రామన్నపేట, ఆగస్టు 31 ప్రభాతవార్తేశ*

ప్రధాని నరేంద్ర మోడీ మీద అలాగే వారి తల్లి పై ఈనెల 30న బీహార్ లో జరిగిన రాహుల్ గాంధీ యాత్రలో చేసిన తీవ్రమైన వ్యాఖ్యలు సమంజసమైనవి కావని, వాటిని తీవ్రంగా ఖండిస్తున్నామని బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నగరికంటి మొగులయ్య అన్నారు. బిజెపి మండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలోని సుభాష్ సెంటర్లో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మొగులయ్య మాట్లాడుతూ దేశ ప్రధానిపై ప్రతిపక్ష నాయకుడు అనాలోచితంగా వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని, భారతదేశాన్ని కీర్తి ప్రతిష్టలను ప్రపంచ నలుమూలల వ్యాపింప చేస్తున్న ప్రధానిపై ఈ విధంగా వ్యాఖ్యలు చేయడం దేశ ప్రజానీకాన్ని అవమానించినట్టేనని అన్నారు. తక్షణమే రాహుల్ గాంధీ ప్రజానీకానికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ సభ్యులు వనం అంజయ్య, సీనియర్ నాయకులు దోగిపర్తి



సుభాష్, దావునూరి వెంకటేశం, బిజేవైఎం జిల్లా నాయకులు అక్కినేపల్లి సైదులు, మండల ప్రధాన కార్యదర్శిలు జంగిలి సత్యనారాయణ, బెజ్జంకి శివకుమార్, సైదులు, మండల ఉపాధ్యక్షులు కంభంపాటి శివరంజన్, బట్టి రమేష్, మండల కార్యదర్శి రేపాక లింగస్వామి, నాయకులు బైరబోయిన రమేష్, పెండెం శ్రీను, చినపాక స్వామి, బాత్క నరేష్, సైదులు, వీరమల్ల గణేష్, వీరమల్ల నరేష్ ,వీరమల్ల నరసింహ, సుధీర్, సుర్వి శేఖర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక చేయుత

*వలిగొండ ఆగస్టు 31 ప్రభాతవార్త :*



మండలంలోని మొగిలిపాక గ్రామానికి చెందిన సయ్యద్ ఖాసింబీ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా స్థానిక బి ఆర్ ఎస్ నాయకుడు ముద్దసాని కిరణ్ రెడ్డి సౌజన్యంతో సమకూర్చిన 5000 రూపాయలను ఆర్థిక సహాయాన్ని స్థానిక బి ఆర్ ఎస్ నాయకులు ఆదివారం ఆమె కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు భీమనబోయిన బిక్షపతి, మాజీ ఎంపీటీసీ మొగిలిపాక రమేష్, మైనార్టీ నాయకులు షేక్ సైదులు, షేక్ మోలానా, షేక్ ఖాసిం,లక్ష్మయ్య, సిద్దయ్య, మహేష్, శంకర్ రెడ్డి, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# బావిలో దూకి వివాహిత ఆత్మహత్య

*మోత్కూర్ ఆగస్టు 31 ప్రభాతవార్త*

మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని బుజిలాపురం గ్రామంలో ఆదివారం వ్యవసాయ బావిలో దూకి వివాహిత ఆత్మహత్య చేసుకుంది. పోలీసుల తెలిపినవివరాల ప్రకారం మృతురాలు కాసగాని సరిత(35)గా గుర్తించారు. మృతురాలికి భర్త కాస గాని వెంకన్న, కుమారుడు,కూతురు ఉన్నారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

# ఆర్థిక సహాయం అందజేత

*భువనగిరి రూరల్ ఆగస్టు 31 ప్రభాతవార్త:*



భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్. కే జహంగీర్ ప్రమాదవశాత్తు వాగులో పడి మృతి చెందగా ఆదివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన భువనగిరి మాజీ ఎమ్మెల్యే ఫైళ్ళ శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో 20 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం బి ఆర్ఎస్ పార్టీ నాయకులు దేవునూరి బాలయ్య యాక్సిడెంటు కు గురై కాలు తిరగడంతో పరామర్శించి, గ్రామ యువకులు, కార్యకర్తలు కలిసి 30 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు డాక్టర్. ర్యాకల శ్రీనివాస్, తాజ్ పూర్ గ్రామ మాజీ సర్పంచ్ బొమ్మరపు సురేష్, బిఆర్ఎస్ నాయకులు ఓరిగంటి రమేష్ గౌడ్, ఓరిగంటి వేణు గౌడ్, గ్రామ మాజీ వార్డ్ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ముస్లిం మైనార్టీ నాయకులు, గ్రామ ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

# వరదల వల్ల ఏర్పడిన గండ్లను వెంటనే పూడ్చాలి

*గుండాల , ఆగస్టు 31 ( ప్రభాతవార్త:*

మండలం నూనెగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని మినరల్ వాటర్ ప్లాంట్ పరిసరాల్లో రహదారి పరిస్థితి దారుణంగా మారింది. వర్షాలు, వరదల కారణంగా రహదారికి ఇరువైపులా గండ్లు ఏర్పడి స్థానికులకు, వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి.ఆదివారం ఈ పరిసరాలను పరిశీలించిన సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు మద్దెపురం రాజు దెబ్బతిన్న రహదారిని వెంటనే పూడ్చేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . ఈ సందర్భంగా మద్దెపురం రాజు మాట్లాడుతూఈ సమస్యను గ్రామసభలో స్పెషల్ ఆఫీసర్ డి.మల్లయ్య దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు.ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించే ఈ సమస్యను జిల్లా కలెక్టర్, గుండాల ఎంపీడీవో వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో తూనం సైదులు, అండెం అంజిరెడ్డి, లక్ష్మారెడ్డి, బండి రవి, రాజు, రామిరెడ్డి తదితరులు ఈ పరిశీలన కార్యక్రమంలో పాల్గొన్నరు



# సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు ఆర్థిక భరోసా

*భువనగిరి రూరల్ ఆగస్టు 31 ప్రభాతవార్త*



:భువనగిరి మండలం నందనం గ్రామం పరిధిలోని సింగిరెడ్డిగూడెం కు చెందిన కడమంచి శివశంకర్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై తీవ్ర గాయాలు కావడంతో వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు స్థానిక శాసనసభ్యులు అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో దరఖాస్తు చేసుకోగా 40 వేలు మంజూరు కాగా ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండలం ఆదర్శ రైతుల సంఘం అధ్యక్షులు మొలుగు లక్ష్మయ్య లబ్ధిదారుని తండ్రి కడమంచి యాదగిరికి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఆర్థికంగా ఆదుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మొలుగు రాములు, గూడూరు సత్తి రెడ్డి, బొడిగ బాలరాజు, సిద్ధగొని బిక్షపతి గౌడ్, మట్ట లక్ష్మయ్య గౌడ్, చేగురి ఈశ్వరయ్య, సిద్ధగోని అంజమ్మ, మట్ట శోభ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆర్థిక చేయూత

*ఆత్మకూరు(ఎం), ఆగస్టు 31 ప్రభాతవార్త:*



మండల కేంద్రానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు ఎలిమినేటి నర్సింహ తల్లి లక్ష్మీ మ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాది. వారి కుటుంబానికి పట్టణ కాంగ్రెస్ పార్టీ, యూత్ కాంగ్రెస్ ఎన్ఎస్ యుఐ నాయకులు వాట్సాప్ గ్రూపుల ద్వారా సేకరించిన విరాళాల రూపంలో మొత్తం రూ.40,000 వేల రూపాయలను ఆదివారం నర్సింహ కుటుంబానికి ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం, బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు ఎలగందుల శ్రీనివాస్, ఓబిసి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలగందుల మహేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చిత్తర్ల అనిల్ కుమార్, పట్టణ అధ్యక్షులు గుండెగాని కిరణ్, పట్టణ ప్రధాన కార్యదర్శి యాస మురళి, ఎన్ఎస్ యుఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తొండల అనిల్, మండల అధ్యక్షులు యాస సుభాష్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు లోడి మహేష్, రజక సంఘం అధ్యక్షులు ఎలిమినేటి మురళి, ఇందిరమ్మ కమిటీ మెంబర్ పైల్ల దామోదర్ రెడ్డి నాయకులు జన్నాయికోడె యుగంధర్, రంగ స్వామి, ఉగ్గె నరేష్, ఎలగందుల సైదులు, ఆలేటి నరసింహ, మొలుగురి కరుణాకర్, యాస కిరణ్, రాచమల్ల కృష్ణ, బూడిద శేఖర్, పెద్దిటి అంజిరెడ్డి, తవిటి రాజు, వెలమకన్నె సత్యనారాయణ, దిగోజు నర్సింహ చారి, మొలుగు ఉపేందర్, పేరబయిన మధు, రాచమల్ల ప్రసాద్, చేపూరు సోమేశ్వర్ సాయి, ఎలిమినేటి రాజు, ఎలిమినేటి అభినయ్, కందడి మధు, ఎలిమినేటి పుల్లయ్య, ఎలిమినేటి పవన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏకలవ్య జయంతి వేడుకలు

*బీబీనగర్, ఆగస్టు 31 ప్రభాతవార్త:*



మండల ఎరుకల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఏకలవ్యని జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు దేవరాయ మల్లయ్య ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన జెండాను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా పింగల్ రెడ్డి మాట్లాడుతూ ఏకలవ్యుడు గురు భక్తి కలిగిన మహోన్నతమైన వ్యక్తి అని కొనియాడారు. ఏకలవ్యని గొప్పతనాన్ని వివరించారు.ఈ కార్యక్రమంలో బీబీనగర్ మాజీ ఎంపీపీ టంటం లక్ష్మయ్య, ఎంపిటిసిలు పంజాల వెంకటేష్ గౌడ్, గోలి నరేందర్ రెడ్డి, మండల మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి అక్బర్, పంజాల వెంకటేష్ గౌడ్, పిట్టల శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ నాయకులు ఉప్పలంచి శ్రీకాంత్, పంజాల సదానంద్ గౌడ్,ఎరుకల సంఘం నాయకులు దేవరాయ బాలరాజ్, అంగడి లక్ష్మణ్,కూతాడి సారయ్య, కవాడి లక్ష్మయ్య, దేవరాయ రవీందర్, దేవరాయ నరసింహ, కవాడి నాగరాజు, కవాడి ఉపేందర్, మానుపాటి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏకలవ్య జయంతి వేడుకలు

*బీబీనగర్, ఆగస్టు 31 ప్రభాతవార్త:*



మండల ఎరుకల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఏకలవ్యని జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు దేవరాయ మల్లయ్య ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన జెండాను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా పింగల్ రెడ్డి మాట్లాడుతూ ఏకలవ్యుడు గురు భక్తి కలిగిన మహోన్నతమైన వ్యక్తి అని కొనియాడారు. ఏకలవ్యని గొప్పతనాన్ని వివరించారు.ఈ కార్యక్రమంలో బీబీనగర్ మాజీ ఎంపీపీ టంటం లక్ష్మయ్య, ఎంపిటిసిలు పంజాల వెంకటేష్ గౌడ్, గోలి నరేందర్ రెడ్డి, మండల మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి అక్బర్, పంజాల వెంకటేష్ గౌడ్, పిట్టల శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ నాయకులు ఉప్పలంచి శ్రీకాంత్, పంజాల సదానంద్ గౌడ్,ఎరుకల సంఘం నాయకులు దేవరాయ బాలరాజ్, అంగడి లక్ష్మణ్,కూతాడి సారయ్య, కవాడి లక్ష్మయ్య, దేవరాయ రవీందర్, దేవరాయ నరసింహ, కవాడి నాగరాజు, కవాడి ఉపేందర్, మానుపాటి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వరుసగా విడుదలవుతున్న ఓటర్ల సవరణ నోటిఫికేషన్లు

పల్లెల్లో ఎన్నికల కోలాహలంఎంపీటీసీ – జడ్పీటీసీ ఎన్నికల ప్రక్రియ వేగవంతం

*భువనగిరి, ఆగస్టు 31 ప్రభాతవార్త*

రాష్ట్రంలో చాలా కాలంగా నిలిచిపోయిన మండల పరిషత్ (ఎంపీటీసీ), జిల్లా పరిషత్ (జడ్పీటీసీ) ఎన్నికల ప్రక్రియను ప్రభుత్వం మరోసారి ముందుకు తీసుకొస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు అవసరమైన ఓటర్ల జాబితాలు, పోలింగ్ కేంద్రాల ఖరారు పనులు దాదాపుగా పూర్తికావస్తున్నాయి. ఈ నేపథ్యంలో కలెక్టర్లకు ముఖ్యమైన షెడ్యూల్‌ను ప్రభుత్వం ఇప్పటికే పంపించింది. సెప్టెంబర్ 6 నుంచి 8 వరకుప్రజల నుంచి, రాజకీయ పార్టీల నుంచి అభ్యంతరాలు, వినతులు స్వీకరణ, సెప్టెంబర్ 8 జిల్లా స్థాయిలో కలెక్టర్లు, మండల స్థాయిలో ఎంపీడీవోలుఅన్ని రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశాలు, సెప్టెంబర్ 9 స్వీకరించిన అభ్యంతరాలు, వినతుల పరిష్కారం, సెప్టెంబర్ 10:తుది ఓటర్ల జాబితా, తుది పోలింగ్ కేంద్రాల జాబితా విడుదల చేయనున్నారు. గతంలో కరోనా, న్యాయపరమైన సమస్యలు, రాజకీయ పరిస్థితుల కారణంగా ఈ ఎన్నికలు పదేపదే వాయిదా పడ్డాయి. ఇప్పటికేగ్రామపంచాయతీ ఎన్నికలు ఓటర్ల సవరణ జాబితాలు విడుదల అయ్యాయి. ఇదిలా ఉంటే శనివారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేసేందుకు చేసిన తీర్మానాలను ఆదివారం అసెంబ్లీ సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. పంచాయతీరాజ్ శాఖ చట్ట సవరణలకు ప్రభుత్వం అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేయడంతో గ్రామాల్లో ఎన్నికల కోలాహలం కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. గ్రామస్థాయి ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి కార్యక్రమాల పర్యవేక్షణకు ఈ ఎన్నికలు కీలకం కావడంతో ప్రభుత్వం వాటిని అత్యవసరంగా నిర్వహించేందుకు కసరత్తు చేస్తోంది. ఇటీవల ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో నాలుగు ఎంపీటీ స్థానాలు పెరగడంతో త్వరలో జరుగనున్న ఎన్నికల్లో352 స్థానాలకు ఎన్నికలను నిర్వహించనున్నారు. అదే యాదాద్రి భువనగిరి జిల్లాలోగతంలో 17 7ఎంపిటిసి స్థానాలు ఉండగాఅదనంగా మరో స్థానం పెరుగడంతో 178ఎంపిటిసి స్థానాలకు ఎన్నికలను నిర్వహింనున్నారు. యాదాద్రి జిల్లాలో నూతనంగా మోత్కూరు మండలంలోని పాటిమట్ల ఎంపిటిసిస్థానాన్ని ఎంపిక చేస్తూ ప్రకటించారు. ఈఎంపిటిసి పరిధిలోని పాటిమట్ల, సదర్శాపురంగ్రామాలను కలిపి ఎన్నికలను నిర్వహించనున్నారు. అదే సూర్యాపేట జిల్లాలో 2019లోజరిగిన ఎంపిటిసి ఎన్నికల్లో 235 స్థానాలకుఎన్నికలు జరుగనున్నాయి. ప్రతి మండలంలో 5ఎంపిటిసి స్థానాలకు తగ్గకుండా ఉండేలాచేసింది. నల్లగొండ జిల్లాలో రెండు మండలాలు నూతనంగా ఏర్పడ్డాయి. ప్రభుత్వ ఆదేశామేరకు కొన్ని మండలాల్లో ఎంపిటిసి స్థానాలనుతొలగించి కొత్త మండలాలకు కలిపారు. మరోకొన్నింటిని సర్దుబాటు చేశారు. ఇంకోన్నింటిని తొలగించారు. నల్లగొండ జిల్లాలో అధ్యికగా మిర్యాలగూడ మండంలో అత్యధికంగా19 ఎంపిటిసి స్థానాలు ఉండగా, భువనగిరిజిల్లా పరిధిలోని వలిగొండ మండలంలో 17ఎంపిటిసి స్థానాలు ఉన్నాయి. కాగా యాదాద్రిభువనగిరి జిల్లా పరిధిలో 17 మండలాల పరిధిలోని 427 గ్రామ పంచాయతీల్లో 2011జనాభా లెక్కల ప్రకారం 6,14,551 మందిజనాభా ఉండగా, అందులో 3,11,482 మందిపురుషులు, 3,03,069 మంది స్త్రీలు ఉన్నారు. ఎస్సీ కేటగిరి కింద 1,36,108 మంది జనాభాఉండగా, అందులో 57,749 పురుషులు, 56,281మంది స్త్రీలు ఉన్నారు. ఎస్టీ జనాభాకింద 42,497మంది ఉండగా అందులో 21,929 మంది పురుషులు, 20,568 మందిస్త్రీల చొప్పున కలిగి ఉన్నారు. ఇదే జనాభా గణాంకాల లెక్కలపై త్వరలో జరుగనున్నఎంపిటిసి, జెడ్పీటిసి, మున్సిపాలిటీ, గ్రాపంచాయతీ ఎన్నికల ఎస్సీ, ఎస్టీ కేటగిరీల రిజర్వేషన్ల కేటాయించనున్నారు. బిసి ఎంపిటిసి జడ్పిటిసి ,స్థానాలకు ఓటర్ల సంఖ్యను ప్రమాణికంగా తీసుకొని రిజర్వేషన్లను కేటాయించనున్నారు. ఇదిలా ఉండగా సూర్యాపేట జిల్లాలో 235 ఎంపీటీ స్థానాలకు, 23 జడ్పిటిసి స్థానాలకు, నల్గొండ జిల్లాలో 353 ఎంపిటి స్థానాలకు, 33 జడ్పిటి స్థానాలకు ,యాదాద్రి భువనగిరి జిల్లాలో 178 ఎంపిటిసి స్థానాలకు, 17 జెడ్పిటి స్థానాలకు ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు కసరత్తు పూర్తి చేస్తున్నారు.

## బహిరంగ సభకు తరలిన వృద్ధులు, వితంతువులు, మహిళలు

*మోతె, ఆగస్టు 31 ప్రభాతవార్త.*



..సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గంలో నిర్వహించిన చేయూత పెన్షన్ దారుల బహిరంగ సభకు మోతె మండలం నుండి ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రామాంజన్న మాదిగ, మండల అధ్యక్షులు బైరపంగు విజయ్ మాదిగ ఆధ్వర్యంలో వృద్ధులు వికలాంగులు వితంతువులు మహిళలు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. మోతె మండలం నుండి వచ్చిన ప్రజల సమీకరణను పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అభినందించారు. ఈ సందర్భంగా నాయకులు రామాంజన్న మాదిగ, బైరపంగు విజయ్ మాదిగలు కలిసి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారిని ఘనంగా సన్మానించారు. సునీల్ కృష్ణ మాదిగ, ప్రభాకర్ మాదిగ, వెంకన్న మాదిగ, శ్రావణ్ మాదిగ, రవి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## విఘ్నాలు తొలగి అందరికి శుభాలు కలగాలి

*సూర్యాపేట టౌన్, ఆగస్టు 31, ప్రభాతవార్త:*

విఘ్నాలు తొలగి గణనాథుని ఆశీస్సులతో అందరికి శుభాలు కలగాలని మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ అన్నారు. జిల్లా కేంద్రంలోని అలంకార్ చౌరస్తా వద్ద ఏర్పాటుచేసిన వినాయక విగ్రహం వద్ద గణేశుని నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గణపతి హోమం, ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని అనంతరం అనంతరం37 వ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జీ అనంతుల దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమము లో పాల్గొని మాట్లాడారు. ఆది దేవుడుగా భావించే వినాయకుడి నవరాత్రి ఉత్సవాలు కుల మతాలకు అతీతంగా జరుపుకోవడం అభినందనీయమని తెలిపారు. గత పది సంవత్సరాలుగా గణేష్ నిమజ్జనం ను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో జరుపుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి



వై వెంకటేశ్వర్లు, మాజీ కౌన్సిలర్ అనంతుల మల్లీశ్వరి ,మొరిశెట్టి శ్రీనివాస్ నవరాత్రి ఉత్సవ సభ్యులు తోట శ్యాంప్రసాద్, కాసం జగన్, బూర్లె మధు సూధన్, మురారి శెట్టి శ్రీధర్, మహంకాళి రమేష్, పోతుగంటి మల్లికార్జున్, వీరవెల్లి విజయ్,, మనసాని రామ్మూర్తి, జూలకంటి ఉదయ్, గుడిపాటి రమేష్,తెల్ల వెంకటేశ్వర్లు, వందనపు రజనీకాంత్, వీర్లపాటి రమేష్, తదితరులు పాల్గొన్నారు

## ఆక్రమణదారుల నుండి మా భూమిని విడిపించండి

*మిర్యాలగూడ. ఆగస్టు 31 ప్రభాతవార్త*



మా భూమిని కొందరు ఆక్రమించుకుంటున్నారని కబ్జాదారుల నుంచి మా భూమిని కాపాడి న్యాయం చేయాలని పట్టదారులు అబ్దుల్ ముబీన్, హాజీ, మోబిన్, రహీం జబ్బర్ బాయ్ సత్తార్ బాయ్ రఫీ బాయ్ కలీం మతిన్ మూవీస్ ముజ్జు కోరారు. ఆదివారం స్థానికంగా వారు మాట్లాడుతూ మా తండ్రి అబ్దుల్ మజీద్ .మా బాబాయ్ మహ్మద్ హుస్సేన్ పేరు మీద 741 సర్వే నెంబర్లు రెడ్డి కాలనీ భాగ్యలక్ష్మి ౖ రైస్ మిల్లు వెనకాల 1978లో ఆ రెవెన్యూ రికార్డు ప్రకారం రెండు ఎకరాలు 13 గుంటలు ఉండగా అట్టి భూమిని మేము పాలేటి నాగభూశ్నమ్మ 2 ఎకరాల 19 గుంటలు మా తండ్రి మజీద్ మా బాబాయి హుస్సేన్ పేరు మీద రిజిస్టర్ అయిఉందన్నారు. 1995లో ఇట్టి భూమి ప్లాట్లు చేసి అమ్మడం జరిగిందని. కొంత భూమి మాత్రం రైస్ మిల్ సంబంధించిన బూడిద గడ్డ, బురద నీరు ఉండడం వల్ల అట్టి భూమిని మా తల్లిదండ్రులు కొంత భూమిని అమ్ముకుండా వదిలేసిన మిగులు భూమిని కొంతమంది దళారులు ఆక్రమించుకున్నారన్నారు. కాంగ్రెస్ నాయకుడు సలీం. రహీం వారి చుట్టాలు రిజ్వాన్.విక్రమ్ అనే వాళ్ళు 22 గుంటల భూమిని ఐదు లక్షలకు కొనుగోలు చేసినట్లు నకిలీ రిజిస్ట్రేషన్ చేసుకొని ఇప్పుడు ఆక్రమించుకుంటున్నారని ఆరోపించారు. మా భూమిని మేము మ్యుటేషన్ చేపించుకోకపోవడం వలన రెవిన్యూ అధికారుల సహకారంతో ఆ పాలేటి పేరు మీద పహాణి రికార్డులు సృష్టించి తాసిల్దార్ దగ్గర నాలా కన్వర్షన్ చేసుకొని అక్రమ రిజిస్ట్రేషన్లు చేసి మా భూమిని కబ్జా చేయదానికి ప్రయత్నించగా ఒక ఏడాది క్రితం మేము పోలీస్ స్టేషన్లు, మున్సిపాలిటీలో ఫిర్యాదు చేసి ఆపడం జరిగిందన్నారు. ఇప్పుడు ఆ భూమిని కబ్జా చేసి ఫినిషింగ్ వేస్తున్నారని అడ్డుకుంటే బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు స్పందించి అక్రమ కబ్జాను అరికట్టి న్యాయం చేయాలని కోరారు.

# సహకార శాఖలో యాదగిరి సేవలు అభినందనీయం

మాజీ ఎమ్మెల్యే తిప్పన.

*మిర్యాలగూడ. ఆగస్టు 31 ప్రభాతవార్త:*

సహకార శాఖ ద్వారా రైతుల సంక్షేమ కొరకు విశేష కృషి చేసిన ఆలగడప పాక్స్ కార్యదర్శి మిడిదొడ్డి యాదగిరి సేవలు అభినందనీయమని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక లక్ష్మీ ౖ కళ్యాణ మండపంలో జరిగిన సుమారు నాలుగు దశాబ్దాలుగా సహకార శాఖలో వివిధ హోదాల్లో పనిచేసిన ఆయన రైతుల శ్రేయస్సు కొరకు చేపట్టిన సంక్షేమ పథకాల ద్వారా అందించిన రుణాలు వారితో ఉపయోగపడ్డయ న్నారు. సహకార రంగంలో నూతన ఆవిష్కరణలు, విప్లవాత్మకమైనమార్పులతో రైతులకు రుణమాఫీ తో పాటు, స్వల్ప, దీర్ఘ కాలిక రుణాలు అందించి వారి అభ్యున్నతికి ఎంతో కృషిశారన్నారు. సహకార శాఖలో అంచలంచెలుగా ఎదిగి రైతులు, ఖాతాదారుల ఆదరాభిమానాలు చు రగొ న్న యాదగిరి సహకార శాఖ అభివృద్ధికి ఎంతో దోహదపడ్డారన్నారు. పాక్స్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ మాట్లాడుతూ సహకార సంఘాల అభివృద్ధి కొరకు రైతులతో వ్యాపార దృక్పథంతో కాకుండా సేవా దృక్పథంతో పనిచేసిన ఆయన సేవలు హర్షనీయమన్నారు. ఉద్యోగానికి విరమణ తప్ప సామాజిక సేవకు ఎలాంటి అడ్డంకులు లేవని. ఆయన తమ శేష జీవితాన్ని సమాజాభివృద్ధికి వినియోగించాలన్నారు. తన కుటుంబ ఉన్నతితోపాటు, సహకార సంఘ ఉన్నతికి నిస్వార్థంగా, నిబద్ధతతో, క్రమశిక్షణ,పట్టుదలతో అహర్నిశలు శ్రమించిన ఆయన సేవలు పలువురికి ఆదర్శనీయమన్నారు. సెంట్రల్ కోఆపరేటివ్ మేనేజర్ అలివేలు, అసిస్టెంట్ మేనేజర్ బి.రంజిత్ లు మాట్లాడుతూ సహకార రంగంలో వస్తున్న పలు మార్పులకు అనుగుణంగా అంతర్జాల సేవలతో పాటు రైతులకు ఖాతాదారులకు నాణ్యమైన మెరుగైన సేవలందించారన్నారు. అనంతరం యాదగిరి మల్లమ్మ దంపతులను పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీలు షేక్ జిందా, ఒగ్గు జానయ్య, పాక్స్ చైర్మన్లు జడ రాములు, నక్క శేఖర్, అంబటి వెంకట్ రెడ్డి, ఫీల్డ్ ఆఫీసర్ కరుణాకర్. సూపర్వైజర్ ప్రసాద్. సీఈవోలు పడిగేపాటి వెంకట్ రెడ్డి, కొరివి నర్సయ్య, వెంకట్ రెడ్డి. ఇన్చార్జులు సతీష్ నరేష్.మాజీ సర్పంచులు భోగబోయిన రాజు యాదవ్. పోల గాని శ్రీనివాస్ . వెంకటయ్య.కార్యాలయం సిబ్బంది రైతులు తదితరులున్నారు.

